RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 220 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శనివారం 14-03-2026 పేజీలు : 12 వెల: 1-00

## టెన్త్ విద్యార్థులకు గవర్నర్ అభినందనలు



**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** టెన్త్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్, శివ ప్రతాప్ శుక్లా తన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా, తమ జ్ఞానం మరియు ప్రతిభను చూపించే మంచి అవకాశంగా భావించాలని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండి, సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఆత్మ విశ్వాసం విజయానికి ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఆయన ప్రశంసించారు. పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

❑శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోడీ

❑కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



**గువాహటి, మార్చి 13 (ఆర్ఎన్ఎ):** అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝార్ లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ మిగతా 2లో..



# గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురికావొద్దు

❍బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కోరత లేదు

❍అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు

❍జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చేయండి

❍గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి

❍గృహ, ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ, ఆశ్రమాలకు ప్రాధాన్యత

❍ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ

❍కలెక్టర్లు, ఎస్.పి లు, పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో మిగతా 2లో..

## గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

ఇక్కట్లు లేకుండా...బ్లాక్ మార్కెట్ జరక్కుండా చర్యలు: పెట్రో డీలర్లతో సిఎస్ రామకృష్ణారావు సమీక్ష



**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రంలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్యాస్ కంపెనీలను సిఎం రామకృష్ణారావు ఆదేశించారు. రోజువారి సమీక్ష, బ్లాక్ మార్కెటింగ్ లేకుండా చర్యలు, డిస్ట్రిబ్యూటరీలు, ఎజెన్సీల దగ్గర పోలీస్ నిఘా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు, గ్యాస్ వినియోగదా రులకు పంపిణీ, ప్రస్తుత పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు శుక్రవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై విభాగం అధికారులతో సమీక్ష చేశారు. మావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరా, నిల్వలు, రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1.29 కోట్ల గృహ వినియోగదారుల కనెక్షన్లు మిగతా 2లో..

## దేశంలో గ్యాస్ కొరత లేదు

ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు: కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, మార్చి 13 (ఆర్ఎన్ఎ):** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించింది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్‌పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు 48,000 మిగతా 2లో..

## నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

❑టూరిస్ట్ బోల్తాపడి నలుగురు ప్రయాణికుల మృతి

❑క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

❑సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు



**నిజామాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందల్వాయి మండలంలోని గన్నారం శివారులో ఉన్న మిగతా 2లో..

## తృణమూల్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, మార్చి 13 (ఆర్ఎన్ఎ):** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ నేతలకు చుక్కెదురైంది. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే, వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు మిగతా 2లో..

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

■భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

■హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం

■సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే మిగతా 2లో..

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రిడ్జెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో మిగతా 2లో..

## ఎపి మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతి

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి... వివిధ హోదాల్లో పోలీస్ శాఖలో కీలక పదవుల నిర్వహణ



(ఫైల్ ఫొటో)

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్. జె. దొర మరణించారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నారు. అనంతరం ఇంటికి తిరిగి వెళ్లారు. ఇంట్లో బాత్‌రూమ్‌లో ఆయన పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలుస్తోంది. 1965 ఐపీఎస్ బ్యాచ్ అధికారి హెచ్.జె.దొర.1996 నుంచి 2002 వరకు ఉమ్మడి ఏపీ డీజీపీగా దొర విధులు నిర్వహించారు. ఈ సమయంలో ఉమ్మడి ఏపీలో నక్సలైట్లను అణిచి వేయడంలో కీలకంగా వ్యవహరించారు. అలాగే మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

## తృణమూల్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర విమర్శలు చెలరేగాయి.

## ఎపి మాజీ డిజిపి హెచ్‌జె దొర మృతి

సీఐఎస్ఎఫ్ డీజీగా, విజిలెన్స్ కమిషనర్‌గా సైతం దొర పని చేశారు. 943లో శ్రీకాకుళంలో హెచ్.జె.దొర జన్మించారు. తన సుదీర్ఘ జీవితకాలంలో దాదాపు 40 ఏళ్ల పాటు పోలీస్ విభాగంలో వివిధ హోదాల్లో ఆయన సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదట అడిషనల్ డీజీపీగా అనంతరం డీజీపీగా దొర బాధ్యతలు చేపట్టారు. 2002లో డిప్యూటేషన్‌పై దేశ రాజధాని న్యూఢిల్లీలో సీఐఎస్ఎఫ్ డీజీగా పని చేశారు. పోలీసు శాఖతోపాటు క్రీడారంగంలోనూ ఆయన చురుకైన పాత్ర పోషించారు. ఇండియన్ ఒలంపిక్స్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. 1993లో పీపుల్స్ వార్ గ్రూపు లక్ష్యంగా చేసుకున్న 40 మంది పోలీసు అధికారుల జాబితాలో హెచ్.జె.దొర పేరు కూడా ఉంది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయన పోలీస్ మెడల్ అందుకున్నారు.

## గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

ఉన్నాయని, ప్రస్తుత డిమాండ్ కు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లు కు డిమాండ్ మేరకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చేందాల్సిన అవసరం లేదని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, శాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 810 డిస్టిబ్యూటరీ కేంద్రాలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నాయని అన్నారు. వినియోగదారులకు సకాలంలో డెలివరీ జరిగేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమయానికి సరఫరా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళు ందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

# గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురికావొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతు న్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్దాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్టిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్టిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమిక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమిక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

బ్రహ్మంగారి ఆలయం సమీపంలో 44వ జాతీయ రహదారిపై టూరిస్ట్ బస్సు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టూరిస్ట్ బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా.. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం తో బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం గన్నారం గ్రామ శివారులోని బ్రహ్మంగారి ఆలయం దగ్గర చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ బస్సు హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్తుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గాయపడిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. బస్సు బోల్తా పడిన సమయంలో తీవ్ర గాయాల కారణంగా వారు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడగా వారిని స్థానికుల సహాయంతో సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆస్పత్రులకు తరలించినట్లు సమాచారం. వైద్యులు గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ బృందాలు శ్రమించాయి. ఈ ఘటనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం అయింది. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నిర్లక్ష్యం, ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

# దేశంలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల రిఫైనింగ్ కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు. ప్రధానమైన అర్బన్ సిటీలు, కేంద్రాల్లో కమర్షియల్ వినియోగదారుల ఆందోళన, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కమర్షియల్ వినియోగదారులు స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్) నెట్‌వర్క్ ప్రొవైడర్‌ను కానీ, సంబంధిత డీలర్‌ను కానీ సంప్రదించి పీఎన్‌జీ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, బంక్‌లు ఖాళీ అయినట్టు 25,000 డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి నుంచీ తమకు సమాచారం లేదని సుజాతా శర్మ తెలిపారు. వదంతులను విశ్వసించవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టలలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

# మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలేదు

ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం... మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం

మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి... పదేపదే బిజెపిని విమర్శించడం అపండి... తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు.

## దొర మృతికి సిఎంలు, ప్రముఖుల సంతాపం

**అమరావతి/హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసుశాఖకు బ్రాండ్ క్రియేట్ చేయడంలో హెచ్‌జే దొర కీలక పాత్ర పోషించారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. నక్సల్స్ సమస్య పరిష్కరించడంలో సమర్థంగా వ్యవహించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డీజీపీగా హెచ్‌జే దొర సేవలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంలో, పోలీసు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. దొర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సీఎం రేవంత్ తెలియజేశారు. హెచ్.జె.దొర మృతి పట్ల వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్, పోలీస్ సంక్షేమ సంఘం సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గుముఖం పట్టాయి. గురువారంతో పోలిస్తే నేశుక్రవారం నాటి మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకాస్త దిగొచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధరపై రూ.980 పతనమై రూ.1,61,240కు చేరగా.. 22 క్యారెట్ల 10 గ్రాములపై రూ.900 తగ్గి రూ.1,47,800 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. క్రితం రోజుతో పోలిస్తే కిలో వెండిపై రూ.100 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,79,900గా ఉంది. అయితే.. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమే ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హైదరాబాద్ వాసులకు మరో అర్బన్ పార్క్

- గుర్రంగూడ అటవీ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తింపు
- ఉత్తర్వుల జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరవాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర పర్యావరణానికి పెద్ద పీట వేయనుంది. సుమారు 424 ఎకరాల 31 గుంటల భారీ విస్తీర్ణంలో ఈ అటవీ భూభాగం విస్తరించి ఉంది. తెలంగాణ ఫారెస్ట్ చట్టం-1967లోని సెక్షన్ 15 ప్రకారం.. పర్యావరణ, అటవీ శాఖ ఈ హోదాను కల్పించింది. ఈ భూముల్లోని సాహెబ్‌నగర్ కలాన్ గ్రామానికి చెందిన 102 ఎకరాలపై సుదీర్ఘ కాలంగా కోర్టులో వివాదం నడిచింది. దీనిని 'సాహెబ్‌నగర్ కలాన్ కేసు'గా పిలుస్తారు. చివరకు సుప్రీంకోర్టు అటవీ శాఖ వాదనను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడంతో ఆక్రమణదారుల నుంచి ఈ భూమికి విముక్తి లభించింది. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో? ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించే 'గ్రీన్ లంగ్ స్పేస్'గా దీనిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటకుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కుటుంబాలతో కలిసి వారాంతాల్లో సమయాన్ని గడిపేలా విశ్రాంతి ప్రదేశాలు, చిన్నారుల కోసం ప్లే ఏరియాలు రానున్నాయి. అడవుల ప్రాముఖ్యతను వివరించేలా నాలెడ్జ్ సెంటర్లను ఇక్కడ నిర్మించే అవకాశం ఉంది. రిజర్వ్ ఫారెస్ట్ హోదా రావడం వల్ల ఇక్కడ ఉన్న స్థానిక వృక్ష సంపద, జీవవైవిధ్యానికి చట్టపరమైన రక్షణ లభిస్తుంది. ఇకపై ఇక్కడ ఎలాంటి అనధికారిక నిర్మాణాలు లేదా ఆక్రమణలకు తావు ఉండదు. హైదరాబాద్ చుట్టుపక్కల ఇప్పటికే ఉన్న గజ్వేల్, శామీర్‌పేట వంటి అర్బన్ పార్కుల తరహాలోనే.. గుర్రంగూడ పార్క్ కూడా బిఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం, సాగర్ రోడ్ ప్రాంతాల వారికి ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది.

## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బ్జడెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బ్జడెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

మార్చి 16న నోటిఫికేషన్

**నిర్మల్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బాసర, మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల షెడ్యూల్‌ను ఆర్జీయూకేటీ బాసర వీసీ గోవర్ధన్ శుక్రవారం విడుదల చేశారు. దీని ప్రకారం.. మార్చి 16న నోటిఫికేషన్, మార్చి 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల పక్రియ కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు టీజీఆన్‌లైన్ సెంటర్లు/మీసేవ/యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రొవిజినల్ జాబితాను మే 30న ప్రకటించి తొలి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 5న నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్, ప్రవేశాల కన్వీనర్ శీలం శేఖర్, కో-కన్వీనర్ బండి హరికృష్ణ, అసోసియేట్ డీన్‌లు డా.మహేష్, డా. విఠల్, డా.దేవరాజ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## భారీ జీఎస్టీ కుంభకోణం బట్టబయలు

రూ.84.15 కోట్ల మోసం జరిగినట్లు గుర్తింపు

**హైదరాబాద్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ భారీ జీఎస్టీ కుంభకోణాన్ని బయటపెట్టింది. సుమారు రూ.84.15 కోట్ల విలువైన ఐటీసీ మోసం జరిగినట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు, ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్‌ను అధికారులు అరెస్టు చేశారు. నిందితుడు నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు గుర్తించారు. సందీప్‌కు సంబంధమున్న ఇతర సంస్థల్లోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. ఈక్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను అధికారులు రద్దు చేశారు.

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# రాహుల్.. అపరిపక్వ విపక్షనేత !

భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలి గాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హార్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్దిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుం దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించా లని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో అ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

## జెఇఇ దరఖాస్తుదారులకు ఛాన్స్

**హైదరాబాద్,మార్చి13(ఆర్ఎన్ఎ):** జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలనే వారికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుభవార్త చెప్పింది. దరఖాస్తు చేసుకొనేందుకు మరో చాన్స్ ఇచ్చినట్టు పేర్కొన్నది. విద్యార్థుల నుంచి పెద్దఎత్తున వినతులు వచ్చిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విండోను అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించింది. గురువారం నుంచి శుక్రవారం రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఇప్పటికే సమర్పించిన దరఖాస్తుల్లో మార్పు చేసుకొనే అవకాశం లేదని స్పష్టం చేసింది. జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 9 వరకు జరుగనున్నాయి.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

### అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు... గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు

**న్యూఢిల్లీ,మార్చి13(ఆర్ఎన్ఎ):** అమెరికా, ఇజ్రాయిల్ కలసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర



ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి.

మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు. అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులో ఉండటం ఆ దేశానికి వ్యూహాత్మక బలంగా చూడాలి. అదే తమ ట్రంప్ కార్డు అని ఇరాన్ నూతన అధినేత కూడా వ్యాఖ్యానించారు. ఇకపోతే గల్ఫ్ పరిణామాలు భారతదేశంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నాయి. ఇండియా ముడి చమురు కోసం పశ్చిమాసియాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో అది భారతదేశ ఇంధన భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. అయితే ఇవన్నీ ఇప్పట్లో కలొఇక్కి వస్తాయని అనుకోవడానికి లేదు. ప్రత్యమ్నాయాలు చూసుకోవాల్సిందే.

# పెరిగిన బుకింగ్‌లు.. సరఫరాపై నిబంధనలు

### కట్టెలను ఆశ్రయిస్తున్న గృహస్థులు, హోటల్ నిర్వాహకులు... గ్యాస్ దొరక్క మూతపడుతున్న అనేక హోటళ్లు

**నిజామాబాద్, మార్చి 13 (ఆర్ఎన్ఎ):** యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో గ్యాస్, పెట్రోలు, డీజిల్ సరఫరాలో మార్పులు జరుగుతున్నాయి. ఇప్పటికే మార్కెట్‌లో కమర్షియల్ సిలిండర్ల కొరత పెరిగింది. ఇదే పరిస్థితి మరికొద్ది రోజులుంటే హోటళ్లు మూసివేయాల్సి వస్తుందని యాజమాన్యాలు ఇప్పటికే ప్రకటించాయి. అయితే డిమాండ్‌కు సరిపడా కమర్షియల్ సిలిండర్లు లేకపోవడం, సరఫరా చేసే అవకాశాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ ప్రభావం గృహ కనెక్షన్లపైనా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎల్పీజీ కొరత లేదని అధికారులు చెబుతున్నా.. కొరత ఉంటుందనే వార్తలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు భయాందోళనకు గురవుతున్నారు. సిలిండర్లు బుక్ చేసేందుకు పోటీ పడుతున్నారు. ఈక్రమంలో బుకింగ్‌ల సంఖ్య ఒక్కసారిగా పెరుగుతున్నది. గడిచిన నాలుగు రోజులుగా రోజుకు 25వేల పైచిలుకు బుకింగ్ అవుతున్నట్టు ఆయా గ్యాస్ కంపెనీలు ఏజెన్సీల ద్వారా తెలుస్తున్నది. గతంలో ఒక సిలిండర్ పూర్తయిన తర్వాత బుక్ చేసుకునేవారు. ప్రస్తుతం సిలిండర్ పూర్తి కాకముందే ముందు జాగ్రత్తగా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే డిమాండ్‌కు అనుగుణంగా గ్యాస్ సరఫరా లేక బుక్ కావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. సరఫరా విషయంలో ఇప్పటికే కంపెనీలు, ఏజెన్సీలు పలు నిబంధనలు పెట్టాయి. ఒక సిలిండర్ కనెక్షన్ ఉన్న వారు 21 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని, అలాగే రెండు సిలిండర్లు ఉన్న వారు 30 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని సూచిస్తున్నాయి. ఆ ప్రకారం బుక్ చేసినా



సీరియల్ సంఖ్యను బట్టి డెలివరీ ఉంటుందని చెబుతున్నాయి. ఈ నిబంధన ఉమ్మడి కుటుంబాలు, ఎక్కువ కుటుంబ సభ్యులున్న కుటుంబాలకు ఇబ్బందిగా మారుతున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతానికి గ్యాస్ కొరత లేదని, కానీ, నిబంధనలు మాత్రం అమలు చేయక తప్పదని ఉమ్మడి జిల్లాలోని పౌరసరఫరా అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిజానికి ఇంకా వీలైనంత ఎక్కువ విక్రయించడానికి ఇన్నాళ్లూ ఆయా కంపెనీలు బంకు యజమానులకు వివిధ రకాల స్కీంలను అమలు చేశాయి. కానీ, మూడు రోజులుగా ఆ స్కీములను ఎత్తివేశాయి. దీనికి కారణం ఆయా కంపెనీలు వీలైనంత మేరకు.. డీజిల్ విక్రయాలను తగ్గించే దిశగానే ఆలోచనలు చేస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పరిశ్రమలను డీజిల్ కొరత వెంటాడుతున్నది. వాహనాలపై కూడా ఇప్పుడిప్పుడే ప్రభావం చూపుతున్నట్టు తెలుస్తున్నది. పరిస్థితి ఇలానే ఉంటే మరో మూడు నాలుగురోజుల్లో డీజిల్ ప్రభావం ప్రారంభమయ్యే అవకాశాలు ఉంటాయని యజమానులు చెబుతున్నారు.ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదంటూ చమురు సంస్థలు ప్రకటనలు చేస్తున్నాయి. గ్యాస్ కనెక్షన్‌దారులకు స్వయంగా మెసేజ్‌లు సైతం పంపిస్తూ అప్రమత్తం చేస్తున్నాయి. అవసరానికి తగిన మొత్తంలో సిలిండర్ల సరఫరా ఉందని చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో కాసులకు కక్కుర్తి పడుతోన్న గ్యాస్ ఏజెన్సీలు భిన్నంగా ప్రవర్తిస్తున్నాయి. కొరత ఉందంటూ ప్రచారం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఎల్పీజీ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సిలిండర్ బుకింగ్ చేసేందుకు క్యాష్ మాత్రమే తీసుకుంటుండటం అనుమానాలకు తావిస్తోంది. వారం క్రితం వరకు ఎల్పీజీ సిలిండర్ ధర రూ.928.50 ఉండగా రూ.60 పెంపుదలతో రూ.988కి చేరింది. వంటింట్లో సిలిండర్ అత్యవసరం కావడంతో రూ.వేయి వెచ్చిస్తున్నప్పటికీ సిలిండర్లు ఇంటికి చేరడం లేదు. ఇంట్లో పొయ్యి వెలిగించడమే గగనమైంది. సిలిండర్ బుక్ చేసేందుకు కొరత పేరుతో రూ.50 నుంచి రూ.100 వరకు గ్యాస్ ఏజెన్సీలు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుకింగ్ చేసుకున్న తర్వాత ఇంటికి సిలిండర్ చేర్చేందుకు సైతం సతాయిస్తున్నాయి. రద్దీ ఎక్కువగా ఉందంటూ తప్పించుకుంటుండడంతో అదనంగా డబ్బులు ఇచ్చిన వారికే సరఫరా చేస్తున్నట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాణిజ్య సిలిండర్ల సరఫరా భారీగా క్షీణించింది. చమురు సంస్థల నుంచి డిమాండ్‌కు సరిపడా రాకపోవడంతో హోటళ్లు స్వచ్ఛందంగా మూసేస్తున్నారు. వ్యాపారాలు బంద్ చేసుకుని మిన్నకుండిపోతున్నారు. హోటళ్లు మూత పడటంతో ఉపాధి దెబ్బతిని కార్మికులు విలవిల్లాడుతున్నారు. మరోవైపు వివాహాల సీజన్ కావడంతో వాణిజ్య సిలిండర్ల కొరత ప్రభావం సెగలు పుట్టిస్తోంది. కట్టెల వంటపైనే వివాహాల్లో భోజనాలు రెడీ చేస్తున్నారు. ఒక్కసారిగా కట్టెలకు డిమాండ్ పెరుగుతుండటంతో వాటి ధరలు సైతం పెరిగినట్లుగా తెలుస్తోంది. కిరాయి ఇంట్లో జీవనం సాగించే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి.

# అమెరికా విమాన వాహకనౌక అబ్రహం లింకన్‌పై దాడి

### ప్రకటించిన ఇరాన్..తిప్పి కొట్టిన అమెరికా

**టెహ్రాన్,మార్చి13(ఆర్ఎన్ఎ):** అమెరికా విమాన వాహకనౌక అబ్రహం లింకన్‌పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. తమ బాలిస్టిక్ క్షిపణులు ఈ యుద్ధ విమానాన్ని ఢీకొట్టాయని వెల్లడించింది. దాంతో అది పనిచేయడం లేదని, గల్ఫ్ జలాల నుంచి వెనక్కి తగ్గిందని పేర్కొంది. అయితే అమెరికా ఈ ప్రకటనను తోసిపుచ్చింది. ఇరాన్‌పై అమెరికా చేస్తోన్న 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'కి ఈ నౌక మద్దతు ఇస్తూనే ఉందంటూ ఇరాన్ ప్రకటనలను ఖండించింది. ఈమేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. అమెరికా మీడియా కథనాల ప్రకారం.. అబ్రహం లింకన్‌కు అతిదగ్గరగా ఓ ఇరాన్ పడవ వచ్చింది. దానిని గుర్తించిన అమెరికా దళాలు కాల్పులు జరిపాయి. అయితే ఈ ఘటనలో యూఎస్ నౌక దెబ్బతిన్నదా, లేదా అని మాత్రం పేర్కొనలేదు. ఇక, ఇరాన్‌తో యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ట్రంప్ సేనలు దీనిని దక్షిణ చైనా సముద్రం నుంచి పశ్చిమాసియాకు తరలించాయి. ఇందులో ఎనిమిది స్క్వాడ్రన్ల యుద్ధ విమానాలు ఉంటాయి. అబ్రహం లింకన్‌పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. యుద్ధం ప్రారంభమైన మూడు రోజుల తర్వాత నాలుగు క్షిపణులతో దాడి చేశామని చేసిన ప్రకటన కలకలం సృష్టించింది. అయితే ఆ ప్రకటనలో నిజం లేదని అప్పుడు కూడా అమెరికా తోసిపుచ్చింది. ఇరాన్ వద్ద భారీస్థాయిలో హైపర్‌సోనిక్, నౌకా విధ్వంసక క్షిపణులు ఉన్నప్పటికీ అవి అమెరికన్ విమాన వాహక నౌకను తాకడం దాదాపుగా అసాధ్యమనే చెబుతుంటారు. విమాన వాహక నౌక ప్రధాన బలం దాని మీద ఉండే యుద్ధ విమానాలే. యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్, ఎఫ్-35సి స్టెల్త్ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు సహా అనేక విమానాలు ఉన్నాయి. ఇవి శత్రువుపై దాడి చేయడంతోపాటు విమాన వాహకనౌకను రక్షించే సామర్థ్యాన్ని కలిగిఉన్నాయి. పోరు సమయంలో విమాన వాహక నౌక సాగరంలో స్థిరంగా ఉండదు. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో కదులుతుంటుంది. రియల్‌టైమ్ ఉపగ్రహ నెట్‌వర్క్ లేకుండా దీని జాడను ఎప్పటికప్పుడు పసిగట్టడం కష్టం. యూఎస్ఎస్ అబ్రహం లింకన్ ప్రస్తుతం అరేబియా సముద్రంలో.. ఇరాన్ తీరానికి దూరంలో వ్యూహాత్మక ప్రదేశంలో సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ సమీపంలో మోహరించిన అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ లో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. 'జెరాల్డ్‌లోని లాండ్రీ ప్రదేశాల్లో ఈ మంటలు చెలరేగాయి. అయితే అందుకు యుద్ధం కారణం కాదు. ఆ మంటలను ఆర్పేశాం. నౌకలోని ప్రొపల్షన్ ప్లాంట్‌కు ఎలాంటి డ్యామేజ్ జరగలేదు. గాయపడిన ఇద్దరు నావికులకు చికిత్స అందుతోంది. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ నౌక ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా ఎర్రసముద్రంలో తన సహకారాన్ని కొనసాగిస్తోందని సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు

### భారత్‌కు అనమతించిన అమెరికా వాణిజ్య శాఖ.... ఇందన సంక్షోభానికి తెరదించే యత్నంగా వెల్లడి

**వాషింగ్టన్,మార్చి13(ఆర్ఎన్ఎ):** ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికాల ఉద్రిక్తతల నేపథ్యంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ దేశాలకు కాస్త ఉపశమనం లభించింది. రష్యా చమురు కొనుగోలుకు స్వల్పకాలికంగా అనుమతినిస్తూ అమెరికా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్రంలో నిలిచిపోయిన చమురును కొనుగోలు చేసేందుకు ఏప్రిల్ 11 వరకు అవకాశం కల్పించింది. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి భారంగా మారుతున్న తరణంలో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకు రావడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'ప్రపంచ ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని పెంపొందించడం, ధరలను అదుపులో ఉంచేందుకే ట్రంప్ ఈ నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతానికి సముద్రంలో నిలిచిపోయిన చమురు రవాణాకు మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయి' అని బెసెంట్ స్పష్టం చేశారు. రష్యాపై ఆంక్షలు అమల్లో ఉన్నప్పటి కీ




అమెరికా తాత్కాలిక సడలింపులతో పుతిన్ ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని బెసెంట్ అన్నారు. రష్యాకు వచ్చే ఆదాయంలో అధిక భాగం చమురు వెలికితీసే సమయంలోనే పన్నుల రూపంలో అందుతుందని, ఇప్పుడు రవాణాలో ఉన్న చమురు అమ్మకం వల్ల వారికి అదనపు ప్రయోజనమేమీ ఉండదని ఆయన వివరించారు. ఈ నిర్ణయం వల్ల స్వల్పకాలికంగా ధరలు పెరిగినా.. దీర్ఘకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఇది ఎంతో మేలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే.. తాజా సడలింపులతో మార్చి 12 నాటికి నౌకల్లో లోడ్ అయిన రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను ఏప్రిల్ 11 వరకు విక్రయించుకోవచ్చు. గతంలో అమెరికా ఆంక్షలు విధించిన రష్యన్ సంస్థల నుంచి ఉత్పత్తైన చమురును కూడా ఇప్పుడు కొనుగోలు చేసుకోవచ్చు.

ఇకపోతే ప్రపంచ దేశాల్లో ఇంధన సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో భారత్‌కు ఇరాన్ ఉపశమనం కలిగించింది. భారతీయ ట్యాంకర్లను హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లేందుకు అనుమతించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య జరిగిన చర్చల అనంతరం.. భారత జెండాలు కలిగిన నౌకలకు టెహ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ పరిణామంతో అమెరికా, ఇజ్రాయెల్, ఐరోపా దేశాలకు చెందిన నౌకలు ఆంక్షలు ఎదుర్కుంటున్నప్పటికీ.. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ ట్యాంకర్లు వ్యూహాత్మకంగా హోర్ముజ్ జలసంధిని దాటినట్టు పేర్కొన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలకు సంబంధంలేని నౌకలకు మాత్రం ఆంక్షల నుంచి సడలింపునిచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన తర్వాత తొలిసారిగా భారతీయ నౌకలు జలమార్గం గుండా సురక్షితంగా ప్రయాణించడం విశేషం.

# మామిడిపండుతో లాభాలు మెండు








పండ్లల్లో రారాజు మామిడిపండు. ఇది నోటికి రుచికరంగా, కంటికి అందంగా ఉండడమే కాకుండా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఈ పండులో ఉండే న్యూట్రీషియన్లు వ్యాధి నిరోధకతను పెంచడంలో గొప్పగా సహాయపడుతుంది. ఈ పండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం..

భోజనం తర్వాత చాలామంది మామిడి పండ్లు తింటారు. ఈ పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవాహికలోని ఆహారాన్ని స్ఫటికాలుగా విచ్ఛిన్నం చేసి త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది అజీర్ణం, అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధ సమస్యలను తగ్గిస్తుంది.

మామిడిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందులో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.



మామిడిపండులో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది.

మామిడిపండ్లలో ఎసిడిటిని తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఉండే మాలిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్‌ను కలిగి ఉండటం వల్ల ఇది ఎసిడిక్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతుంది.

మామిడిపండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు మెటబాలిక్ రేటును పెంచుతాయి. నడుము చుట్టూ ఉన్న కొవ్వును కరిగిస్తాయి.

మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తాయి. విటమిన్ సి, ఫైబర్, పెక్టిన్ శరీరంలో హాని చేసే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.

ఈ పండులో న్యూట్రీషియన్లు, ఆంటీయాక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌ను నివారించగలిగిన శక్తి సామర్థ్యాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయని పరిశోధనలో తేలింది. పురుషుల్లో కనిపించే లుకేమియా, ఇతర రకాల క్యాన్సర్లను ఎదుర్కొనే గుణాలు మామిడిపండ్లలో ఉన్నాయి.

మామిడి పండును తినడం వల్ల నోటిలోని చెడు బ్యాక్టీరియా నశిస్తుంది. దంతాలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా దఢంగా ఉంటుంది. పంటినొప్పి, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి ఇతర చిగుళ్ల సమస్యలు దూరమవుతాయి.

# అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

గెలిచే వరకే రాజకీయాలు..తరవాత అభివృద్ధి

ప్రజాప్రతినిధులకు మంత్రి పొంగులేటి హితవు




**ఖమ్మం,మార్చి13(ఆర్ఎన్ఎ):** ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతినిధులేనని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వం 6 తేదీ నుంచి 99 రోజుల పాటు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా ఆ వ్యక్తి ఉంటే గ్రామం అభివృద్ధి జరిగిందని చెప్పుకునేలా పని చేయాలని దిశానిర్దేశర చేశారు. అధికారులు కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు వారు ఉన్నప్పుడు మంచి పనులు జరిగాయని ప్రజలు చెప్పుకోవాలన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు అభివృద్ధి పనుల కోసం నిధులు మళ్లీ వస్తాయని.. వచ్చిన నిధులను ప్రణాళికబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడేలాగా వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. సర్పంచ్‌లకు మునుపే ట్రైనింగ్ ఇచ్చారని, వారి విధులు ఏంటి, మీరు ఎలా పని చేయాలనే విషయాలు ఇప్పటికే అర్థమై ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వేసవిలో తాగునీరు సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని ఆదేశించారు. ఏ గ్రామ పంచాయతీకి అత్యధిక నిధులు వచ్చాయో ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యం అయ్యేలా పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశర చేశారు.

# హార్మోజ్ జలసంధి మూసే ఉంచుతాం

అమెరికాపై ప్రతీకార దాడులు ఆగవు... పొరుగుదేశాలు అమెరికా స్థావరాలు మూసేయాలి

ఇరాన్ కొత్తనేత మొజ్తబా ఖమేనీ తొలి ప్రకటన... ప్రసారం చేసిన ఇరాన్ టెలివిజన్

**టెహ్రాన్,మార్చి13(ఆర్ఎన్ఎ):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చిన వేళ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ సంచలన ప్రకటన విడుదల చేశారు. హోర్ముజ్ జలసంధిని మూసే ఉంచుతామని అన్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను తన తండ్రి అయతొల్లా అల్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా-ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచే చర్యగా అభివర్ణించారు. ఆయన ప్రకటనను ఇరాన్ టెలివిజన్ ప్రసారం చేసింది. మొజ్తాబా మాత్రం కెమెరా ముందుకు రాలేదు. ఇరాన్ సుప్రీం నేతగా ఎన్నికైన తర్వాత ఆయన అధికారిక ప్రకటన విడుదల చేయడం ఇదే మొదటిసారి. మధ్యప్రాచ్యంలో శత్రులక్ష్యాలపై దాడులు కొనసాగిస్తామని కూడా మొజ్తాబా హెచ్చరించారు. అమెరికా స్థావరాలను మూసివేయాలని ఆయా దేశాలకు పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ ప్రజలు చిందించిన రక్తం, ముఖ్యంగా మినాబ్‌లో జరిగిన పాఠశాల బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకారం తీర్చుకునే విషయంలో వెనుకంజ వేసేది లేదన్నారు. యుద్ధంలో శత్రువులు కలిగించిన నష్టానికి ఇరాన్ పరిహారం కోరుతోందని మొజ్తాబా అన్నారు. పరిహారం చెల్లించని పక్షంలో అంతే మొత్తాన్ని వాళ్ల ఆస్తుల నుంచి తీసుకుంటుందని, అది సాధ్యం కాకుంటే అంతే మొత్తంలో ఆస్తులకు నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత కష్టకాలంలో దేశంలోని ప్రజలు, సంస్థలు కలిసికట్టుగా ఉండాలని, అమెరికా చెబుతున్న అబద్ధాలను తిప్పికొట్టాలని, జాతీయ సమైక్యతను చాటుకోవాలని కోరారు. ఇరాన్ అమరవీరుల ప్రతీకారం తీర్చుకుంటామని మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను మూసివేయాలని పిలుపునిచ్చారు. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో అమెరికా, హోర్ముజ్ జలసంధిపై కఠినమైన వైఖరిని ప్రస్తావించారు. 'ఈ ప్రాంతంలోని అన్ని అమెరికా స్థావరాలను వెంటనే మూసివేయాలి, లేకపోతే వాటిపై దాడి కొనసాగుతుంది' అని హెచ్చరించారు. కాగా, దాడుల్లో గాయపడి ఇప్పటి వరకు బయటకు కనిపించని సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో ఒక ప్రెజెంటర్ వినిపించారు. హోర్ముజ్ జలసంధి మూసివేత కొనసాగించాలని ఒక లెవరేజ్ సాధనంగా అది ఉండాలని ఆయన అన్నారు. పొరుగు దేశాల పట్ల ఇరాన్ విధానం సహకారంగా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నించారు. 'ప్రాంతీయ దేశాలతో స్నేహపూర్వక సంబంధాలకు ఇరాన్ మద్దతు ఇస్తుంది. కానీ అమెరికన్ దళాలకు ఆతిథ్యం ఇవ్వకుండా వారిని హెచ్చరిస్తుంది' అని పేర్కొన్నారు. మరోవైపు ఇరానియన్ల రక్తానికి ప్రతీకారం తీర్చుకోవడానికి తాము వెనుకాడబోమని మోజ్తాబా ఖమేనీ స్పష్టం చేశారు. స్కూల్‌పై క్షిపణి దాడిలో సుమారు 110 మంది పిల్లలతో సహా168 మంది మరణించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పోరాటాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే లెబనాన్, ఇరాక్, యెమెన్‌తో సహా ఈ ప్రాంతంలోని మిత్ర సాయుధ సమూహాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడుల్లో గాయపడిన ఆయన కుమారుడైన మోజ్తాబా ఖమేనీ తన తండ్రి అధికారాన్ని దక్కించుకున్నారు.

# ఆరోగ్య చిట్కాలు...



వాజిలైన్ లో రెండు చుక్కల విటమిన్ ఈ నూనె ను కలిపిన మిశ్రమం చివర్ల చిట్లిపోయిన వెంట్రుకలకు, ముఖం మీద నల్లటి మచ్చలకు మంచి ముందుగా పనిచేస్తుంది.

- రాగి పాత్రలలో నీటిని కానీ, ఆహారాన్ని కానీ తీసుకోవటం వల్ల కంటి చూపు మెరుగవుతుంది. ఇంకా, ఏజింగ్ లక్షణాలను కూడా దూరం చేస్తుంది.
- నానబెట్టిన వాల్ నట్స్ ను ప్రతి రోజు ఉదయం పూట తీసుకుంటే శరీరబరువు అదుపులో ఉంటుంది, జుట్టు బాగా పెరుగుతుంది, ఇంకా జ్ఞాపక శక్తి మెరుగవుతుంది.


# అధిక రక్తపోటు ఉన్నవారు వీటిని తీసుకోకూడదు...!



అధిక రక్తపోటు గతంలో వృద్ధులలో కనుగొనబడింది. అయితే ఇప్పుడు యూత్ లో కూడా దర్శనమిస్తోంది. అధిక బీపీ సమస్యకు కారణం రెగ్యులర్ డైట్ లేకపోవడం, జీవనశైలిలో తేడాలు. అయితే, చాలా మంది ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోరు. అయినప్పటికీ, అధిక రక్తపోటుకు చికిత్స చేయకుండా వదిలేస్తే ప్రాణాంతకం కావచ్చు. అధిక బీపీ ఉన్నవారు ఈ క్రింది పదార్థాలకు దూరంగా ఉండాలి.

ఉప్పులో సోడియం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటు రోగులకు ఉప్పు శత్రువుగా చెబుతారు. అధిక రక్తపోటు ఉన్న రోగులలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. కొందరికి ఆహారం మీద ఉప్పు చల్లడం అలవాటు. అటువంటి పదార్థాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. ఆహారంలో సముద్రపు ఉప్పుకు బదులుగా రాతి ఉప్పును ఉపయోగించడం మంచిది. ప్రాసెస్ చేసిన మాంసాన్ని వాడకూడదు. ఎందుకంటే ఇందులో సోడియం కంటెంట్ కూడా ఎక్కువగా ఉంటుంది. దానిని కాపాడేందుకు ఉప్పు కలుపుతారు. కాబట్టి, ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినకూడదు. ఇది కాకుండా సాస్, ఊరగాయ, చీజ్ లేదా బ్రెడ్‌తో మాంసాన్ని తినడం వల్ల సమస్య వేగంగా పెరుగుతుంది. కాబట్టి బీపీ ఎక్కువగా ఉన్నవారు ప్రాసెస్ చేసిన మాంసానికి దూరంగా ఉండాలి. కాఫీలోని కెఫిన్ రక్తపోటును పెంచడానికి పనిచేస్తుంది. అందువల్ల, అధిక రక్తపోటు ఉన్న రోగులకు కాఫీ తాగమని నిపుణులు సలహా ఇవ్వరు. మీకు అధిక రక్తపోటు సమస్య ఉంటే, కాఫీని మానేయడం మంచిది.

## కిడ్నీస్టోన్స్ ను తొలగించండి ఇలా ?



ఇటీవలి కాలంలో కిడ్నీలో రాళ్లు ఎక్కువవుతున్నాయి. ఎక్కువ పని గంటలు, శరీరానికి సరిపడా నీరు అందకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. కిడ్నీ స్టోన్ యొక్క లక్షణాలు ఏమిటో తెలుసు కుందాం.విపరీతమైన వెన్నునొప్పి, కడుపునొప్పి, మూత్ర విసర్జనలో హెచ్చుతగ్గులు, మూత్రనాళంలో మంట, గులాబీ, ఎరుపు లేదా తెలుపు మూత్రం, మూత్రంలో దుర్వాసన, తరచుగా మూత్రవిసర్జన వంటి లక్షణాలు ఉంటాయి.అదనంగా, ఇన్ఫెక్షన్ తర్వాత వికారం, వాంతులు, చలి మరియు జ్వరం మూత్రపిండాల్లో రాళ్ల ఉనికిని సూచిస్తాయి. కిడ్నీలో రాళ్లను మందులతో తొలగించవచ్చు. అయితే ఈ లక్షణాలు స్వల్పంగా ఉంటే ఇంట్లోనే చికిత్స చేయవచ్చు. ఎలాగో తెలుసుకుందాం.ఆయుర్వేదం- కిడ్నీలో రాళ్లను వదిలించుకోవడానికి ఒక వ్యక్తి క్రమం తప్పకుండా నిమ్మరసం తాగాలని పరిశోధనలు చెబుతున్నాయి. నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కాల్షియం నుండి రాళ్ళు ఏర్పడకుండా శరీరం నిరోధిస్తుంది. సిట్రిక్ యాసిడ్ రాయిని విచ్ఛిన్నం చేస్తుంది మరియు దానిని బయటకు పంపుతుంది.నిమ్మరసం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. లెమన్ వాటర్ రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీరంలోని బ్యాక్టీరియా నశిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఆయుర్వేద శాస్త్రాలలో తులసికి చాలా ప్రాముఖ్యత ఉంది. తులసి ఆకులలో ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లను కరిగించి నొప్పిని తగ్గిస్తుంది. తులసి ఆకులలో శరీరజీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి ఉపయోగించే అనేక పోషకాలు ఉన్నాయి.తులసి ఆకులు శరీరంలో ఎలాంటి వాపునైనా తగ్గిస్తాయి. తులసి ఆకు రసంలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరంలో మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అయితే, అన్ని మూత్రపిండాల్లో రాళ్లు ప్రారంభ దశలో పని చేయవు. వ్యాధి ముదిరిన తర్వాత తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

# వేసవిలో వడదెబ్బ తగలకుండా కాపాడే ఆహారాలు ఇవి



వేసవిలో చాలా మంది వడదెబ్బ బారిన పడుతుంటారు. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే కొన్ని ఆహార పదార్థాలు తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

వేసవిలో మీ శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు గుమ్మడికాయ, దోసకాయ తినాలి. ఇవి మీ శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

సబ్జా గింజలల్లో పీచు, ప్రొటీన్లు ఎక్కువగా ఉండటం వల్ల అవి శరీరంలోని వేడిని తగ్గించి చల్లగా ఉంచుతాయి.

నారింజ, నిమ్మకాయలు, వంటివి తీసుకోవడం వల్ల మీ శరీరంలో ఎలక్ట్రోలైట్స్ స్థాయిలు బాగుంటాయి.

పెరుగులో పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల అది శరీరాన్ని చల్లగా ఉంచి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

వేసవిలో నిమ్మరసం తీసుకోవడం వల్ల అవి శరీరం లోపలి నుండి మీకు తాజాదనాన్ని అందించేందుకు సహాయపడతాయి. శరీరాన్ని కూల్ గా ఉంచుతాయి.

ఇంకా పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు వంటివి తీసుకుంటే మీకు అలసట అనేదే తెలీదు. శరీరం చల్లగా ఉంటుంది.

రాగిజావను పాలు, బెల్లం, యాలకుల పొడితో కలిపి కాచుకుని తాగే అలవాటు ఉందా.. అయితేవేసవి కాలం రాగానే చాలామంది రాగిజావ తాగుతుంటారు.రాగిజావ నిజంగా ఆరోగ్య ప్రదాయినే. వేసవిలో రోజుకోసారి రాగిజావ తీసుకోవడం వల్ల కడుపులో చల్లగా ఉండటంతోపాటు మరెన్నో లాభాలు ఉన్నాయి.



# ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతపై మోడీ మౌనం

పార్లమెంటులో చర్చించాలన్న ఎంపి చామల

**న్యూఢిల్లీ, మార్చి 13 (ఆర్ఎన్ఎ):** ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. పశ్చిమాసియా దేశాల్లో జరుగుతున్న యుద్ధంపై పార్లమెంట్‌లో ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు. ఎల్పీజీ సమస్యను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. 18వ లోక్‌సభలో కేంద్రప్రభుత్వం వాస్తవాలు మాట్లాడనీయడం లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం మోదీ ప్రభుత్వ అజెండాగా మారిందని ఆగ్రహించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడే మాటలను నరేంద్రమోదీ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ట్రంప్ చర్యలను మోదీ ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రంప్‌నకు మోదీ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ పరిస్థితులు, ప్రభావంపై ప్రధాని నరేంద్రమోదీ పార్లమెంట్‌లో మాట్లాడాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధరల పెరుగుదల, కొరతపై పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. కట్టెల పొయ్యిలు, వంట పాత్రలు, ఎల్పీజీ సిలిండర్ల పోస్టర్లతో నిరసనకు దిగారు. విపక్షాల ఆందోళనలో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఇండియా కూటమి ఎంపీలు పాల్గొన్నారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

## మార్చి 9 నుంచి మార్చి 15 వరకు 'డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాలు

**విజయవాడ, మార్చి 13 (పిఐబి):** భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన "హర్ పేమెంట్ డిజిటల్" మిషన్‌లో భాగంగా, 2026 మార్చి 9 నుంచి మార్చి 15 వరకు 'డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాలను' నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం "సురక్షితమైన డిజిటల్ చెల్లింపులు" అనే థీమ్‌తో, "థోడా ధ్యాన్ సే" (కాస్త జాగ్రత్తగా) అనే సందేశంతో దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా, విస్తృతంగా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**ముఖ్యమైన అంశాలు**

భద్రతకే ప్రథమ ప్రాధాన్యత: డబ్బు పొందేందుకు ఎప్పుడూ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవద్దు లేదా పిన్ ఎంటర్ చేయవద్దు.

క్రెడెన్షియల్స్ గోప్యత: పిన్ లేదా ఓటిపి ని ఎవరితోనూ పంచుకోవద్దు. ఇది మీ డిజిటల్ సంతకం వంటిది.

నమ్మశక్యం కాని ఆఫర్లు: నమ్మలేనంత గొప్పగా అనిపించే ఆఫర్లను ఎప్పుడూ నమ్మవద్దు.

తనిఖీ చేయడం అలవాటుగా మార్చుకోండి: డబ్బు పంపే ముందు గ్రహీత పేరు, నగదు మొత్తం, ఇతర వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయకుండా పంపవద్దు.

**ప్రధాన సందేశం:**

సురక్షితమైన డిజిటల్ లావాదేవీల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ "డిజిటల్ పేమెంట్ మిత్ర"గా మారాలని ఈ ప్రచారం ప్రోత్సహిస్తోంది.

## క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కేంద్రంగా మారిన జిల్లా ఆసుపత్రి



**పెద్దపల్లి మార్చి 13: (నేటి మనదేశమ్):** పెద్దపల్లి పెద్దకల్వలకి చెందిన 51 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది. ఈ పేషెంట్ కి ఆపరేషన్ స్టార్ట్ చేసి లోపల చూసినప్పుడు గర్భ సంచి లో 3 గడ్డలు ,మరియు మూత్రాశయం గర్భసంచి మధ్యలో ఒక పెద్ద గడ్డ కనపడింది. మూత్రాశయం గడ్డ నీ గర్భ సంచి ని చాలా జాగ్రత్త వహిస్తూ ఈ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. చందపల్లి కి చెందిన 45 సంవత్సరాల ఒక మహిళ కుడి భుజం పై సుప్రాస్పినేటస్ టెండన్ పాక్షికంగా తెగిపోయినది. ఆర్థ్రోస్కోపిక్ విధానంలో కుడి భుజం సుప్రాస్పినేటస్ టెండన్ రిపేర్‌ను సుచర్ ఆంకర్‌తో స్థిరపరచడం జరిగినది. రామగుండముకి చెందిన 19 సంవత్సరాల ఒక మహిళకు ఎడమ మోకాలి అంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ పూర్తిగా చీలిపోవడం జరిగినది. సెమిటెండినోసస్--గ్రాసిలిస్ గ్రాఫ్ట్, ఎండోబటన్ ఫిక్సేషన్ ఉపయోగించి ఆర్థ్రోస్కోపిక్ ఏసీఎల్ పునర్నిర్మాణ శస్త్రచికిత్స నిర్వహించబడింది. ఇట్టి సర్జరీలలో పాల్గొన్న వైద్యుల బృందం గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, ఆర్తోపెడిషియన్ డాక్టర్ శశికాంత్, డాక్టర్. వినయ్ కుమార్, జనరల్ సర్జన్ డాక్టర్. విష్ణుచంద్రిక, అనేస్తేషియా డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని. ఈ ఆపరేషన్ లలో సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ కూడా పాల్గొన్నారు. ఈ మూడు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, ఆర్ఎంఓని, నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియచేయడమైనది, ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

- రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి...
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి మార్చి 13: (నేటి మనదేశమ్):** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం--అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న అపారమైన శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం, శక్తిని క్రీడలు, చదువు, సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని,ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం--అనర్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్‌ఐలు రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పద్మశాలి సంఘంలో వివాదం..
# రూ.2.5 కోట్ల చందాల లెక్కలపై సభ్యుల ప్రశ్నలు

**మెట్ పల్లి,మార్చి 13(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**మార్కండేయ మందిర నిర్మాణం మధ్య ఆర్థిక పారదర్శకతపై చర్చ జిల్లాలోని మెట్‌పల్లి పట్టణ పద్మశాలి సంఘంలో మార్కండేయ మందిర నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆర్థిక లావాదేవీలు, సంఘ ఎన్నికల నిర్వహణపై వివాదం ముదురుతోంది. ప్రస్తుత సంఘ కార్యవర్గం తీరుపై కుల సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. చందాల లెక్కలు వెల్లడించాలంటూ డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుత సంఘ అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం ఆధ్వర్యంలో మార్కండేయ మందిర నిర్మాణానికి దాదాపు రూ.2.5 కోట్లకు పైగా చందాలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి ఇప్పటివరకు సభ్యులకు లేదా 24 వార్డుల ప్రతినిధులకు పూర్తి వివరాలు వెల్లడించలేదని సభ్యులు ఆరోపిస్తున్నారు. చందాలు ఇచ్చిన దాతలకు, కుల బాంధవులకు నిధులపై పారదర్శకత ఉండాలని వారు కోరుతున్నారు.**ఎన్నికల నిర్వహణపై విమర్శలు**సంఘం నియమావళి ప్రకారం మూడేళ్ల పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా ఆలస్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జూలైలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉన్నందున అప్పటి వరకు ఎన్నికలు ఉండవని అధ్యక్షుడు రాజారాం పేర్కొన్నట్లు సమాచారం. కొందరు సభ్యులు దీనిని ఎన్నికలను వాయిదా వేయడానికి తీసుకున్న నిర్ణయంగా అభిప్రాయపడుతున్నారు. అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుకు సమావేశంఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కేసుల సురేందర్ ఆధ్వర్యంలో ఆదివారం (15-03-2026) ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించి అడ్‌హాక్ కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఆ కమిటీ సూచనల మేరకు దేవాలయ నిర్మాణం, సంఘ ఎన్నికలపై తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశానికి పద్మశాలి సంఘ సభ్యులు, ప్రస్తుత అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, వార్డు కమిటీ ప్రతినిధులు హాజరై తమ సూచనలు ఇవ్వాలని కోరారు.

## ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

**జగిత్యాల,మార్చి 13(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది.జనరల్ కోర్సులకు సంబంధించి 5671 విద్యార్థులకు గాను 5571 విద్యార్థులు హాజరు కాగా 100 విద్యార్థులు గైర్హాజరయ్యారు మరియు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 546 విద్యార్థులకు గాను 494 విద్యార్థులు హాజరు కాగా 52 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.55% విద్యార్థులు పరీక్షలు రాశారు. శుక్రవారం రోజు తో జనరల్ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగిసాయి.ఎవరైనా విద్యార్థులు పరీక్షలు సరిగా వ్రాయలేదని అనుకుంటున్న వారు మే నెలలో జరుగబోయే సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం కావాలని, సమయాన్ని వృదా చేయరాదని పరీక్షల కన్వీనర్ బి. నారాయణ సూచించారు. ఎలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు.జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసి మానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ తెలిపారు.

## పదోవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల,మార్చి 13(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జిల్లా పరిధిలోని 68 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో వుంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా పరీక్ష కేంద్రల చుట్టుపక్కల ఏలాంటి సభలు, సమావేశాలు,ర్యాలీలకు,మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు,నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు మునివేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసే విధంగా ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

## మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి.

-శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ



**జగిత్యాల, మార్చి 13(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**వాల్మీకి రాసిన రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి ఐదు రోజుల్లో అందరికి అర్థం అయ్యే విధంగా రచించిన మహిళా కవయిత్రి కుమ్మర మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శాలివాహన సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ఉన్న శాలివాహన సంఘ భవనంలో శుక్రవారం మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను లింగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు సిరికొండ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణతో పాటు వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాన్ తదితరులు మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. 16వ శతాబ్దంలో శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ గుర్తింపు పొందిందన్నారు. మహిళలతో పాటు కుమ్మరి కులస్థులు మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతూ ఆమె ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం జిల్లా కేంద్రంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా జగిత్యాల ప్రాంత నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు శంకరయ్య, జిల్లా వృత్తి విభాగం అధ్యక్షుడు మామిడిపెల్లి మహిపాల్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు చింతకింది నరేష్, జిల్లా కోశాధికారి సిరికొండ రాజన్న, సహాయ అధ్యక్షుడు సిరికొండ వెంకటి, కోశాధికారి అనీల్, ఉపాధ్యక్షుడు గంగాధర్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సిరికొండ శ్రీనివాన్, నాయకులు సిరికొండ మొండయ్య, సిరికొండ రాజేశం తదితరులు ఉన్నారు.

## చలో కలెక్టరేట్ ఆఫీస్ ఈనెల 16న నాలుగు లేబర్ కోట్లు రద్దుకై ఐ.ఎఫ్ టి.యు. పీలుపు



**మందమర్రి మార్చి 13: (నేటి మనదేశమ్):** 2026 ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తున్న లేబర్ కోర్సును కార్మిక వర్గానికివురి తాళ్లు కానున్నాయి కనుక దేశ కార్మిక వర్షానికి ఈ కోడ్స్. నాలుగు లేబర్ కొడ్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు డిమాండ్ చేస్తుంది గత ప్రభుత్వం రూపొందించిన రూల్స్ ను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న లేబర్ కార్డులను రద్దు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ ను అమలు చేయమంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వా మంత్రిత్వ శాఖకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం కనుక ఈనెల 16 3 2026న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను కాంట్రాక్ట్ కార్మిక వర్గం మొత్తం కలిసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈరోజు చలో హైదరాబాద్ సెంట్రల్ లేబర్ కమిషనర్ ఈనెల 23 3 2026 నా హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టర్స్ విడుదల చేయడమైనది ఈ కార్యక్రమంలోడి బ్రహ్మానందం సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడుగాటి శ్రీనివాస్ సింగరేణి కాంగ్రెస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శిఎండి జాఫర్ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడుకాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులుపి మహేశ్వరిశ్రీ సునీత ఎస్ కనకయ్య ఆర్ విజయ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## మందమర్రి ఏరియాలోని కే కే 5 గనిని సందర్శించిన జిఎం సేఫ్టీ సాయిబాబా.




**మందమర్రి మార్చి 13: (నేటి మనదేశమ్):** మందమరి ఏరియాలోని ఏకైదు గనిని.శుక్రవారం కార్పొరేట్ జి ఎం సేఫ్టీ సాయిబాబా సందర్శించారు. ఈ సందర్భంగా.గనికి సంబంధించిన ఉత్పత్తి లక్ష్యాలు రక్షణ వివరాలను గని మేనేజర్ శంభూనాథ్ పాండేను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం సేఫ్టీ మాట్లాడుతూ రక్షణ తో కూడిన ఉత్పత్తి యాజమాన్యం లక్ష్యమని చెప్పారు ప్రమాదాలు లేని సింగరేణి ధ్యేయంగా ఉద్యోగులు అధికారులు కలిసికట్టుగా అంకితభావంతో పనిచేయాలన్నారు. యాజమాన్యం రక్షణకే పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. పనిలో ఏకాగ్రతతో పనిచేయడం ద్వారా ప్రమాదాలు జరగవున్నారు. కేకే ఐదు గానికి రక్షణలో ఉత్పత్తిలో మంచి రికార్డులు కలిగి ఉండాలి తెలిపారు. ప్రతిరోజు రక్షణ సూత్రాలు పాటిస్తూ పని చేయడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు సంభవించ వని తెలిపారు. ప్రమాదాల నివారణకు అత్యంత సాంకేతికత పరిజ్ఞానంతో కూడిన రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలకు కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని దీనిని సాధించడంతో పాటు అదన ఉత్పత్తి సాధించి రికార్డులు నెలకొల్పాలన్నారు. అనంతరం ఆయన గనిలో దిగారు. పని స్థలాలు పర్యవేక్షించారు. ఉద్యోగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జి ఎం సేఫ్టీ రఘుకుమార్ మందమరి ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య కేకే వన్ గ్రూప్ ఏజెంట్ రాంబాబు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి..మతసామరస్యా నికి ప్రతీకగా నిలుస్తాయి


ఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ
చల్మెడ లక్ష్మీ నరసింహా రావు ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందుకు
హాజరైన , పలువురు మత పెద్దలు



**వేములవాడ మార్చి, 13: నేటి మన దేశమ్ ప్రతినిధి** :ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది... గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా చల్మెడ లక్ష్మీనరసింహారావు తో పాటు మత పెద్దలు హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మీనరసింహారావు ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జుర వండ్లు, డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజాను విరమింపజేశారు. ముస్లిం సోదరులు నమాజ్ చేశారు. అనంతరం (తామ్) డిన్నర్ కార్యక్రమంలో పాల్గొని మైనార్టీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈసందర్భంగా బీ ఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. గత పది ఏళ్ల పాలనలో ముస్లిం సంక్షేమానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ముస్లింలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు అనంతరం లక్ష్మీ నరసింహారావు ను పలువురు బీ ఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఏనుగు తిరుపతి రెడ్డి, రాఘవరెడ్డి, గజానంద రావు, రామతీర్థం రాజు, డాక్టర్ శ్రీనివాస్, బీ ఆర్ఎస్ మైనార్టీ నాయకులు అంజద్ పాషా, సయ్యద్ ఉమర్, షేక్ రఫీక్, అసద్, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

- ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్-ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ




**వేములవాడ, మార్చి 13: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ బస్టాండ్ వద్ద గల వేములవాడ మండల ఆటో డ్రైవర్స్ యూనియన్ పాయింట్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మోడెం సురేష్ మాట్లాడుతూ వేములవాడకు వచ్చే భక్తులతో ఆటో డ్రైవర్లు మర్యాదగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అవసరమైన పత్రాలు అయిన రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్ తదితర పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు.అదేవిధంగా అన్ని ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించి అప్రమత్తంగా ఉండి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మోటారు వాహన చట్టంలోని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ భక్తుల పట్ల మర్యాదగా, బాధ్యతతో వ్యవహరించాలని ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సుమారు 200 మంది ఆటో డ్రైవర్లు హాజరయ్యారు.

## మూవీ మసాలా.. ఎంటర్‌టైన్మెంట్ న్యూస్

## రావిపూడి... థియేటర్లలోనే కాదు టీవీలోనూ కింగ్



అనిల్ రావిపూడిని టాలీవుడ్లో అందరూ హిట్ మెషీన్ అంటారు. తన సినిమాల ఫలితాలను చూస్తే.. ఇందులో అతిశయోక్తి ఏమీ లేదనిపిస్తుంది. దర్శకుడిగా తన తొలి చిత్రం 'పటాస్' పెద్ద బ్లాక్‌బస్టర్. లేటెస్ట్‌గా ఆయన్నుంచి వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' రీజనల్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. మధ్యలో అనిల్ తీసిన సుప్రీమ్, రాజా ది గ్రేట్, ఎఫ్-2, సరిలేరు నీకెవ్వరు, ఎఫ్-3, భగవంత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నాం.. వీటిలో హిట్లు, సూపర్ హిట్లు, బ్లాక్‌బస్టర్లు ఉన్నాయి. అనిల్ సినిమాలు థియేటర్లలో ఇరగాడడమే కాదు.. టీవీల్లోనూ అంతే మంచి ఫలితాన్ని అందుకున్నాయి. తన సినిమాల టీఆర్పీ రేటింగ్స్ చూస్తే అవి ఏ స్థాయిలో టీవీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయో అర్థమవుతుంది. అనిల్ రావిపూడి సినిమాల్లో అత్యధిక టీఆర్పీ తెచ్చుకున్న సినిమా.. మహేష్ బాబు హీరోగా నటించిన 'సరిలేరు నీకెవ్వరు'. ఆ సినిమాకు రికార్డు స్థాయిలో 24.2 టీఆర్పీ వచ్చింది. ఆ తర్వాత విక్టరీ వెంకటేష్ మూవీ అత్యధికంగా 18.6 రేటింగ్ సాధించింది. వెంకీతో అనిల్ చేసిన లేటెస్ట్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' 18.3 రేటింగ్ సాధించింది. టీఆర్పీ రేటింగ్స్ గత కొన్నేళ్లలో బాగా పడిపోయాయి. అయినా సరే ఈ చిత్రానికి గత ఏడాది ఈ స్థాయిలో రేటింగ్ రావడం విశేషమే. రవితేజ సినిమా 'రాజా ది గ్రేట్'కు 18.4 టీఆర్పీ వచ్చింది. అది కూడా సూపర్ రేటింగే. 'సుప్రీమ్' సినిమాతో అనిల్ రావిపూడి 15.4 రేటింగ్ సాధించాడు. ఇక ఈసారి సంక్రాంతి వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాన్ని థియేటర్లలో జనం ఎలా ఎగబడి చూశారో తెలిసిందే.

అయినా సరే అది టీవీలో 14.2 రేటింగ్ సాధించడం విశేషం. అనిల్ రావిపూడి చిత్రాల్లో అతి తక్కువగా ఆడింది ఎఫ్-3 మూవీ. దానికి టీఆర్పీ 9.3 వచ్చింది. పటాస్ కూడా అంతే రేటింగ్ సాధించింది. భగవంత్ కేసరి 9.9 రేటింగ్ తెచ్చుకుంది. అనిల్ మిగతా చిత్రాలతో పోలిస్తే ఈ రేటింగ్స్ తక్కువే కానీ.. మామూలుగా చూస్తే మాత్రం అవి కూడా మంచి టీఆర్పీలే. మొత్తంగా చూస్తే అనిల్ సినిమాలను థియేటర్లలోనే కాదు.. టీవీల్లోనూ జనం విరగబడి చూస్తున్నారని ఈ రేటింగ్స్ చూస్తే అర్థమవుతుంది.

## రష్మిక అంత టార్చర్ అనుభవించిందా?



కన్నడలో 'కిరిక్ పార్టీ' అనే చిన్న సినిమాతో కెరీర్‌ను మొదలుపెట్టి.. ఇప్పుడు ఇండియాలోనే టాప్ హీరోయిన్లలో ఒకరిగా ఎదిగింది రష్మిక మందన్నా. పాన్ ఇండియా స్థాయిలో సంచలనం రేపిన పుష్ప, పుష్ప-2, యానిమల్, ఛావా చిత్రాల్లో ఆమె కథానాయికగా నటించింది. కొన్నేళ్లుగా ఇండియన్ స్క్రీన్ మీద తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్న ఆమె.. ఇటీవలే విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలోనూ స్థిరపడింది. ఇలా చాలా హ్యాపీగా ఉన్న సమయంలో రష్మిక గురించి అనవసర చర్చ జరుగుతోంది సోషల్ మీడియాలో. రష్మిక తల్లికి సంబంధించిన 8 ఏళ్ల నాటి ఆడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. దాని మీద సీరియస్ అయిన రష్మిక.. పాత విషయాలను సామాజిక మాధ్యమాల్లోకి తెచ్చి ఇబ్బంది పెట్టడం గురించి ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే ఈ పోస్టులను సోషల్ మీడియా నుంచి తప్పించాలని డిమాండ్ చేసింది. ఇంతకీ ఆ ఆడియోలో రష్మిక తల్లి ఏమందన్నది ఆసక్తికరం. 'కిరిక్ పార్టీ' హీరో, నిర్మాత రక్షిత్ శెట్టితో రష్మికకు ఎనిమిదేళ్ల కిందట నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. అప్పటికి రష్మిక వయసు 19 ఏళ్లే. రక్షిత్‌కు అప్పటికే 32 ఏళ్లు వచ్చాయి. ఐతే ఈ రిలేషన్‌షిప్‌లో రష్మిక ఏమాత్రం సంతోషంగా లేదని.. రక్షిత్ కుటుంబం పెట్టిన ఆంక్షలతో బాగా ఇబ్బంది పడిందని.. తన తల్లి ఆడియో కాల్‌ను బట్టి అర్థమవుతోంది. 'గీత గోవిందం' సినిమాలో లిప్ లాక్ సీన్ చేసినందుకు.. రక్షిత్ కుటుంబం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందని.. ఇందుకు ప్రతిగా ప్రెస్ మీట్ పెట్టి తాను పెళ్లి తర్వాత సినిమాల నుంచి తప్పుకుంటున్నట్లు స్టేట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేసిందని.. అంతేకాక రక్షిత్ కుటుంబానికి రష్మిక తల్లి క్షమాపణ చెప్పాలని కూడా షరతు పెట్టిందని ఈ ఆడియో కాల్ ద్వారా అర్థమవుతోంది. ఆ సమయంలో రష్మికకు రక్షిత్ ఎంతమాత్రం మద్దతుగా నిలవలేదని.. అతడి తల్లి రష్మికతో, ఆమె కుటుంబంతో చాలా దురుసుగా వ్యవహరించిందని.. ఈ ఆడియో క్లిప్ స్పష్టం చేసింది. మొత్తంగా చిన్న వయసులో తెలిసీ తెలియక రక్షిత్‌తో ఎంగేజ్మెంట్ చేసుకున్న రష్మిక.. దాని వల్ల చాలా ఇబ్బంది పడిందని.. అందుకే ఎంగేజ్మెంట్ రద్దు చేసుకుని తనకు నచ్చినట్లు కెరీర్‌ను తీర్చిదిద్దుకుందని రష్మిక అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ముందు రక్షిత్ బాధితుడంటూ అతడి మీద సానుభూతి చూపిస్తూ, రష్మికను ఎటాక్ చేసేవాళ్లు కన్నడ జనం. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో తిరుగుతున్న క్లిప్ చూశాక పరిస్థితి అందుకు విరుద్ధమని అర్థమవుతోంది.

## 'కల్కి'పై విమర్శలకు కట్టుబడి ఉన్న లిరిసిస్ట్



ప్రభాస్ కెరీర్లో 'బాహుబలి-2' తర్వాత అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచిన 'కల్కి' మెజారిటీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కేవలం రెండు సినిమాల అనుభవంతో నాగ్ అశ్విన్ ఆ చిత్రాన్ని ఎవ్వరూ ఊహించనంత గ్రాండ్‌గా, ఒక విజువల్ వండర్‌గా తీర్చిదిద్దాడు. పురాణాలను భవిష్యత్తుకు ముడిపెట్టి రూపొందించిన కథ ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచింది. కానీ ఆ సినిమా మీద కొన్ని విమర్శలూ తప్పలేదు. ముఖ్యంగా కర్ణుడి పాత్రను ప్రెజెంట్ చేసిన విధానం పట్ల ఒక వర్గం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ప్రభాస్ చేసిన కర్ణుడి పాత్రను ఎలివేట్ చేయడం కోసం అర్జునుడి పాత్రను తక్కువ చేసి చూపారన్నది వారి అభ్యంతరం. దుష్టుడైన దుర్యోధనుడి పంచన చేరి పాపాలు చేసిన కర్ణుడిని చాలా సినిమాల్లో చాలా గొప్పవాడిగా చూపించి జనాలకు ఆ పాత్ర మీదే వేరే అభిప్రాయం కలిగేలా చేశారన్నది ఎప్పట్నుంచో ఉన్న వాదన. 'కల్కి' రిలీజ్ టైంలో ఈ చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. టాలీవుడ్లో ప్రముఖ గేయ రచయితల్లో ఒకరైన అనంత శ్రీరామ్.. 'కల్కి'లో కర్ణుడి పాత్రను ప్రెజెంట్ చేసిన తీరును అప్పట్లో తప్పుబట్టాడు. ఇప్పుడు మరోసారి ఆయన ఆ టాపిక్ మీద మాట్లాడాడు. తన మాటలకు ఇప్పటికీ కట్టుబడే ఉన్నానని.. కర్ణుడి పాత్రను అలా చూపించడం తప్పు అని.. ఇలా ఎవరు చేసినా తాను ఊరుకోనని ఆయన స్పష్టం చేశాడు. ఓ ఇంటర్వ్యూలో అనంత శ్రీరామ్ మాట్లాడుతూ.. "రామాయణ, మహాభారతాలు కేవలం కథలు కావు. అవి మన చరిత్ర. ఆ ఇతిహాసాలను ఉన్నది ఉన్నట్లుగా మనకు అర్థమయ్యేలా రాశారు. వాటిని ఇష్టం వచ్చినట్లు మార్చే హక్కు ఎవరికీ లేదు. కమర్షియల్ హంగుల కోసం ఒక చెడ్డ పాత్రను గొప్పగా ఎలివేట్ చేసి చూపిస్తే అస్సలు సహించలేం. గతంలో ఇలాంటి తప్పులను ప్రశ్నించడానికి సరైన వేదికలు ఉండేవి కావు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అందుకే గొంతెత్తి మాట్లాడుతున్నాను. భవిష్యత్తులో మన పురాణాలను ఎవరు వక్రీకరించినా నా స్పందన ఇలాగే ఉంటుంది" అని స్పష్టం చేశాడు.

## వేగం పెంచాలోయ్ 'బైకర్' సాబ్



జనవరిలో సంక్రాంతి పండక్కు నారి నారి నడుమ మురారితో సూపర్ హిట్ కొట్టిన శర్వానంద్ మూడు నెలలు దాటడం ఆలస్యం ఏప్రిల్ 3 బైకర్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ స్పోర్ట్స్ డ్రామాలో యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఒక ముఖ్య పాత్రను పోషించారు. ఇప్పటిదాకా వచ్చిన కంటెంట్ శర్వా కష్టాన్ని బయట పెడుతున్నాయి తప్ప అసలు కంటెంట్ రివీల్ కావడం లేదు. ఈ క్రమంలో పబ్లిసిటీ వేగాన్ని పెంచాల్సిన బాధ్యత బైకర్ బృందం మీద ఉంది. దురంధర్ రివెంజ్, ఉస్తాద్ భగత్ సింగ్ వచ్చిన రెండు వారాల తర్వాత రిలీజ్ కాబట్టి శర్వా టీమ్ టెన్షన్ పడనక్కర్లేదు. చక్కగా ప్రమోషన్లు చేసుకుంటే జనానికి ఇందులో ఏముందో రీచ్ అవుతుంది. స్పోర్ట్స్, అందులో తెలుగు జనాలకు అంతగా సుపరిచితం కాని బైక్ రేసింగ్ కాబట్టి దానికి అనుగుణంగా ప్రేక్షకులను చేరుకోవాలంటే ఏం చేయాలో ముందు దాన్ని ప్లాన్ చేసుకోవాలి. కేవలం పోస్టర్లతో పనవ్వదు. మరిన్ని వీడియోలు బయటికి రావాలి. శర్వా జిమ్ లో కసరత్తులు చేయడం వగైరాలు ఓకే కానీ మరింత సాలిడ్ విజువల్స్ అసలు సినిమా నుంచి కట్ చేసి చూపించాలి. ముఖ్యంగా ట్రైలర్ ఇక్కడ చాలా కీలక పాత్ర పోషిస్తుంది. బిజినెస్ పరంగా యువి క్రియేషన్స్ కు మంచి ఆఫర్లే వస్తున్నాయి. కపుల్ ఫ్రెండ్లీ డీసెంట్ సక్సెస్, రాబోయే విశ్వంభర పాన్ ఇండియా రిలీజ్ దృష్టిలో పెట్టుకుని బయ్యర్ల నుంచి కావాల్సినంత సహకారమే ఉంది. సో బైకర్ కనక సరైన రీతిలో రిజిస్టర్ అయితే ఓపెనింగ్స్, వసూళ్లు రెండూ ఆశించవచ్చు. పోటీ కూడా పెద్దగా లేకపోవడం అడ్వాంటేజ్ అవుతుంది. డాల్బీ విజన్, 3డి లాంటి అత్యాధునిక ఫార్మాట్స్ లో రిలీజ్ చేస్తున్నప్పుడు దానికి తగ్గట్టే హంగామా చేయాలి. లో ప్రొఫైల్ ఇలాంటి మూవీస్ కి సూట్ అవ్వదు. మాళవిక నాయర్ హీరోయిన్ గా నటించిన బైకర్ కు జిబ్రాన్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.



# బిజినెస్ న్యూస్



## అడోబ్ సీఈఓ పదవి నుంచి వైదొలగనున్న శంతను నారాయణ్



అమెరికాకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ అడోబ్‌లో నాయకత్వ మార్పు జరగనుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కొనసాగుతోన్న శంతను నారాయణ్ ఆ పదవి నుంచి దిగిపోనున్నారు. ఈ మేరకు కంపెనీ (గూంశీఎవ) తాజాగా ఓ ప్రకటన చేసింది. తదుపరి సీఈఓ ఎంపిక పూర్తయిన తర్వాత శంతను ఆ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు పేర్కొంది. అయితే, బోర్డు ఛైర్మన్‌గా ఆయన కొనసాగుతారని తెలిపింది. అయితే, ఈ మార్పునకు గల కారణాన్ని మాత్రం కంపెనీ గానీ.. శంతను నారాయణ్ గానీ వెల్లడించలేదు. "సీఈవో బాధ్యతల నుంచి మారాలనుకుంటున్న నా నిర్ణయాన్ని బోర్డుకు తెలియజేశాను. దానికి బోర్డు అంగీకరించింది. ఇది గుడ్‌బై ఎంతమాత్రం కాదు. బోర్డు ఛైర్మన్‌గా కంపెనీ కోసం శ్రమిస్తూనే ఉంటా" అని ఉద్యోగులకు రాసిన మెయిల్‌లో శంతను పేర్కొన్నారు. మరోవైపు, అడోబ్ తదుపరి సీఈఓ ఎంపిక కోసం బోర్డు ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది. భారత్‌కు చెందిన 62 ఏళ్ల శంతను నారాయణ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కాలిఫోర్నియా యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. తొలుత సిలికాన్ గ్రాఫిక్స్, యాపిల్‌లో కొంతకాలం పనిచేసిన ఆయన.. 1998లో అడోబ్‌లో జనరల్ మేనేజర్‌గా చేశారు. 2007లో కంపెనీ సీఈఓగా బాధ్యతలు అందుకున్నారు. ఆయన నాయకత్వంలో కంపెనీ రికార్డు రెవెన్యూను సాధించింది. క్రియేటివ్, డిజిటల్ మీడియా సాఫ్ట్‌వేర్‌లో ప్రత్యేక స్థానం సాధించింది. బిజినెస్ రంగంలో శంతను అందించిన సేవలకు గానూ.. భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

## బేర్‌మన్న సూచీలు.. ఇన్వెస్టర్ల జేబులకు మరో ?10 లక్షల కోట్లు చిల్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు, చమురు ధరలు పెరుగుదల, ఎఫ్‌ఐఐల విక్రయాలు వంటివి సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో సూచీలు వరుసగా మూడోరోజూ భారీ నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1500 పాయింట్లు నష్టపోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.10 లక్షల కోట్లు క్షీణించి రూ.429 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 75,444.22 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,034.42) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 74,454.60 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1470.50 పాయింట్ల నష్టంతో 74,563.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 488 పాయింట్ల నష్టంతో 23,151 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.45గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. ఎల్‌అండ్‌టీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ, బీఈఎల్, మారుతీ సుజుకీ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100.61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5091 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవే..

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు కొనసాగుతున్నాయి. ఖమేనీ మరణంతో ఎంతోకాలం కొనసాగదనుకున్న ఈ పోరు.. ప్రాంతీయ యుద్ధంగా విస్తరించడమే కాకుండా రెండు వారాలు కూడా పూర్తి చేసుకుంటుండడం ప్రతికూల ప్రభావం చూపింది.

తగ్గినట్లే తగ్గిన చమురు ధర మళ్లీ 100 డాలర్ల మార్కును దాటింది. చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని ప్రత్యర్థులపై 'ఒత్తిడి తెచ్చే సాధనం'గా మొజ్తాబా పేర్కొన్నారు. యుద్ధం ముగిసే వరకు దీని మూసివేత కొనసాగుతుందని ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ పేర్కొనడంతో చమురు ధరలు మళ్లీ భగ్గుమన్నాయి.

చమురు ధరలు పెరగడం మన రూపాయి విలువపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దిగుమతుల బిల్లు పెరగడంతో రూపాయిపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది.

మరోవైపు అమెరికాలో రెండేళ్ల కాలవ్యవధి కలిగిన బాండ్లపై రాబడులు ఆరు నెలల గరిష్ఠ స్థాయికి చేరాయి. 10 ఏళ్ల బాండ్ ఈల్డ్స్ కూడా భారీగా పెరిగాయి. అమెరికాలో బాండ్లపై రాబడులు పెరిగితే మనలాంటి వర్ధమాన దేశాల స్టాక్ మార్కెట్‌లకు నిధుల ప్రవాహం తగ్గుతుంది.

దేశీయంగా ఎఫ్‌ఐఐల అమ్మకాలు కొనసాగుతున్నాయి. వరుసగా 10 రోజైన గురువారం కూడా రూ.7050 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించడం ప్రతికూల ప్రభావం చూపింది. గడిచిన 10 ట్రేడింగ్ సెషన్లలో రూ.57వేల కోట్ల షేర్లను ఎఫ్‌ఐఐలు విక్రయించడం గమనార్హం.


## మరో డీల్ దిశగా భారత్-అమెరికా

### : యూఎస్ రాయబారి కీలక ప్రకటన



భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం బలోపేతం దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫ్రేమ్‌వర్క్‌పై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదరగా.. తాజాగా మరో ప్రకటన వెలువడింది. ఇరుదేశాల మధ్య త్వరలోనే క్రిటికల్ మినరల్స్ ఒప్పందం కుదరనున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. ఇండియాటుడే కాంక్లేవ్ 2026లో మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు. "భారత్-అమెరికా ద్వైపాక్షిక సహకారానికి ముఖ్యమైన రంగాల్లో క్రిటికల్ మినరల్స్ కీలకమైనది. ఈ ఖనిజాల విశ్వసనీయ సరఫరా గొలుసులు ఆర్థిక వృద్ధికి, జాతీయభద్రతకు ఎంతో అవసరం. అధునాతన తయారీ, ఇంధన వ్యవస్థలు, సాంకేతికత అభివృద్ధి తదితర రంగాల్లో ఈ ఖనిజాల వినియోగం కోసం ఇరుదేశాల మధ్య అతిత్వరలోనే ఒప్పందం కుదరనుంది" అని సెర్గియో గోర్ వెల్లడించారు. ఈసందర్భంగా భారత్, అమెరికాల మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం అంశాన్ని కూడా అగ్రరాజ్య రాయబారి ప్రస్తావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీ వ్యక్తిగత స్నేహం వల్ల ఈ ట్రేడ్ డీల్ సాధ్యమైందని తెలిపారు. ఏప్రిల్‌లో దీనిపై సంతకాలు జరగొచ్చని పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో భారత తయారీరంగాలకు 30 ట్రిలియన్ డాలర్ల మేర మార్కెట్ అవకాశాలు లభించనున్నట్లు తెలుస్తోంది.

## ఒరాకిల్‌లో ఉద్యోగాల కోత ?



బృంద సభ్యుల సామర్థ్యాలను పెంచడంలో కృత్రిమ మేధ (ఏఐ)కు క్రెడిట్ ఇవ్వడంతో పాటు, డేటా కేంద్రాల్లోకి ప్రవేశించేందుకు నిధులు సమకూర్చుకోవడానికి ఒరాకిల్ సిద్ధమైంది. ఇందులో భాగంగా రాబోయే నెలల్లో ఉద్యోగులను తగ్గించడానికి సన్నాహాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. లారీ ఎల్లిసన్ స్థాపించిన ఈ డేటాబేస్ గ్రూప్ పునర్నిర్మాణ వ్యయాల కోసం, అదనంగా 500 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4,600 కోట్ల)ను కేటాయించినట్లు ఇటీవల త్రైమాసిక ఆదాయ నివేదిక తర్వాత యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌కు సమాచారమిచ్చింది. దీంతో ఆర్థిక సంవత్సరానికి దాని పునర్నిర్మాణ నిధులు 2.1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.19,320 కోట్ల)కు చేరాయి. ఇది మునుపటి సంవత్సరాల కంటే చాలా ఎక్కువ. దీని ప్రకారం చూస్తే ఒరాకిల్ వేల మంది ఉద్యోగులను తగ్గించొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. భారీ ఏఐ డేటా కేంద్రాలను నిర్మించే ప్రణాళికలపై ఒరాకిల్, పెట్టుబడిదార్ల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటోంది. దీనికి రుణాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వచ్చే త్రైమాసికంలో ఉద్యోగుల సంఖ్యను తగ్గించకుండా ఒరాకిల్ పునర్నిర్మాణ ప్రణాళిక పరిధిని 500 మిలియన్ డాలర్లకు పెంచలేదని ఆర్‌బీసీ విశ్లేషకుడు రిషి జలూరియా అభిప్రాయపడ్డారు. తరచుగా ఉద్యోగుల తొలగింపులకు కోడ్‌గా ఉండే పునర్నిర్మాణం ఈ ఆర్థిక సంవత్సరం ముందు కంటే విస్తృతంగా ఉండొచ్చని ఒరాకిల్ సంకేతాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

గత ఏడాది ఆగస్టు-సెప్టెంబరు మధ్య ఒరాకిల్ అమెరికా, కెనడా, భారత్‌లలో 3,000 మందికి పైగా ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. సేల్స్, మార్కెటింగ్‌లో మధ్య స్థాయి ఉద్యోగులను తొలగించిందని ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు తెలిపాయి.

# గ్యాస్ కొరత సామాన్యుడిపై తీవ్ర ప్రభావం

**యుద్ధం వల్ల గల్ఫ్ కుటుంబాల్లో ఆందోళన**
**యుద్ధం ఆపేందుకు కేంద్రం ప్రయత్నం చేయాలి**
**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**




**జగిత్యాల, మార్చి 13(నేటి మన దేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా గ్యాస్ కొరత సామాన్యులపై తీవ్ర ప్రభావం చూపుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అమెరికా సామ్రాజ్య వాదంతో ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై యుద్ధం చేస్తుండడంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచంపై పడుతోందన్నారు. అమెరికా శాంతి కాముక దేశంగా అభివర్ణించుకుంటూ మరో దేశం పై దాడి చేయడం సరికాదన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారత్ పూర్తిగా పాకిస్తాన్ పై పట్టు సాధించే సమయంలో పాకిస్తాన్ కు అండగా అమెరికా ఇండియా పై ఒత్తిడి చేసి, నిలిపి వేసేలా చేసిందన్నారు. ఐక్యరాజ్య సమితి యుద్ధం నిలిపివేసేందుకు ప్రయత్నం ఎందుకు చేయడం లేదన్నారు. గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఎయిర్ బేస్ ల పై ఇరాన్ దాడి చేయడంతో ఆ ప్రభావం భారతీయులపై కూడా పడుతోందన్నారు. క్రూడాయిల్ ధర పెరగడంతో వాణిజ్య అవసరాలకు వినియోగించే కుకింగ్ గ్యాస్ ప్రభావం పాఠశాలల వసతి గృహాలపై పడుతోందన్నారు. ముఖ్యంగా సామాన్యుడిపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొరత రాకుండా, అందుబాటులో ఉండేలా..చర్యలు చేపడుతున్న రానున్న రోజుల్లో ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. యుద్ధం అనంతరం ఊహించిన దాని కన్న ఎన్నో రెట్లు యుద్ధ ప్రభావం ఉంటుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తెలంగాణ వాసులు గల్ఫ్ దేశాల్లో లక్షల్లో ఉన్నారని, వారి క్షేమంపై ఇక్కడ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. యుద్ధ నివారణకు భారత్ తన వంతు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారుల పై పడకుండా చూడాలని, తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలకు అండగా నిలిచేందుకు సిలిండర్ 500 లకే అందజేస్తున్న తరుణంలో సీ ఏం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, వినియోగదారులకు అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. 2005 లో సిలిండర్ ధర 50 పెరిగినప్పుడు పెంపు భారం వినియోగదారులపై పడకుండ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రూ.50 భరించిందన్నారు. 500 లకే సిలిండర్ పథకంలో భాగంగా పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారులపై పడకుండ అందజేయాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద కొంత రాయితీ కల్పిస్తోందని, గ్యాస్ ధర పెంపు భారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం ను కోరారు. ప్రపంచంలోని ముస్లీంలకు పవిత్ర మాసం అయిన రంజాన్ మాసంలో యుద్ధం నిలిచిపోయేలా శాంతిని కోరుకునే దేశంగా కేంద్ర ప్రభుత్వం యుద్ధం ఆపేందుకు పార్లమెంట్ లో తీర్మానం చేసి, యుద్ధం ఆపేందుకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రధాని కి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కండ్లపల్లి దుర్గయ్య, బండ శంకర్, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, దామోదర్ తో పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ**



**జగిత్యాల,మార్చి 13(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::రాబోయే గోదావరి పుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకుని నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో గోదావరి నది తీర ప్రాంతాల్లో ఉన్న ఘాట్‌ల వద్ద సమగ్ర ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్ లకు పుష్కరాల సమయంలో కోట్లాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా కందకుర్తి, పోచంపాడ్, తడపాకల్, వాల్గొండ వంటి ప్రధాన ఘాట్‌ల వద్ద భారీగా భక్తుల రద్దీ ఉండే అవకాశముండడంతో ఈ ప్రాంతాల్లో ముందస్తుగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఘాట్ ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సదుపాయాలు, పోలీస్ భద్రత, సీసీ కెమెరాలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక సేవలు, విద్యుత్ సరఫరా, హైమాస్ట్ లైట్లు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, పార్కింగ్ ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# క్షయ బాధితులు వైద్య సేవలు వినియోగించుకోవాలి

**జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్**




**జగిత్యాల,మార్చి13(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::: క్షయ బాధితులకు సత్వర వైద్య సేవలు అందించాలని జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ కృష్ణమూర్తి తో కలిసి క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు...శుక్రవారం జగిత్యాల మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిలో టీబీ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా పలు విభాగాల వైద్య నిపుణులకు క్షయ బాధితులకు చేపడుతున్న సేవలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.. పల్మనాలజిస్ట్ డాక్టర్ సునీత దేవి డ్రగ్ రెసిస్టెన్స్ టీబీ గురించి వైద్యాధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా క్షయ నివారణ అధికారి డా.శ్రీనివాస్ మాట్లాడుతూ బాధితులకు అందించాల్సిన ప్రత్యేక పరీక్షలు, వైద్యం, చేపట్టాల్సిన చర్యలను గురించి వివరించారు..ఈ కార్యక్రమంలో జగిత్యాల గవర్నమెంట్ మెడికల్ కళాశాల విభాగాధిపతులు,వైద్యాధికారులు, డిపిపిఎం హరీష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్లు శ్రీనివాస్ మహేష్ ఆంజనేయులు హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, సూపర్వైజర్ శ్రీనివాస్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మందమర్రి మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ లోకి ఆర్టీసీ బస్సులు వచ్చాయి



**మందమర్రి మార్చి 13: (నేటి మనదేశమ్):** ఇచ్చిన మాటకు కట్టుబడి కార్మిక గనులు ఉపాధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ వివేక్. మందమరి మార్కెట్ టు వయా రామకృష్ణ పూర్ మీదుగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చేరుకునే విధంగా వారికి కాంగ్రెస్ పార్టీకి పట్టణ అధ్యక్షులకు సీనియర్ నాయకులు జూనియర్ నాయకులు అందరికీ ఈ బస్సు సర్వీసును ప్రజలందరికీ తెలిసేలా ప్రెస్ మీట్ లు వీలైతే ఆటోలో మైకులు పెట్టి మండల గ్రామాల ప్రజలకు పట్టణ ప్రజలకు తెలిసే విధంగా ప్రయత్నం చేయండి సుదీర్ఘకాలం తర్వాత ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాయి మీరు గ్రూపులో పెట్టేంత వరకు మాకు తెలియదు చాలామంది ప్రజలు గ్రూపులో ఉండరు వారికి తెలియదు . ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకునే విధంగా విస్తృతంగా ప్రచారం చేయండి ఈ సర్వీసులను కాన్కూరు గుడిపల్లి వెంకటాపూర్ లేమూరు పొన్నారం ఆదిల్ పేట తుర్కపల్లి సారంగపెల్లి మీదుగా మందమర్రి మార్కెట్ నుండి రామకృష్ణాపూర్ మీదుగా మంచిర్యాల చేరుకునే విధంగా కొన్ని సర్వీసులు ప్రారంభించండి మళ్ళీ జనాలు ఎక్కడం లేదని ఈ రద్దు చేసే ప్రమాదం ఉంటుంది కొన్ని సర్వీసులు శ్రావణ్ పల్లి జెండా వెంకటాపూర్

# ఆసిఫాబాద్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలి..

**ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్ , వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్..**




**ఆసిఫాబాద్, మార్చి 13: (నేటి మనదేశమ్):** పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం 9వ వార్డులో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ , కౌన్సిలర్ లతో కలిసి పాల్గొని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడమే కాకుండా, స్థానిక ప్రజలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి , ప్రజా ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. కేవలం అధికారుల వల్ల మాత్రమే మార్పు రాదని, ప్రజలు కూడా తమ బాధ్యతగా తడి, పొడి చెత్తను వేరు చేయడం నేర్చుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోనే హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అనుసరిస్తే చెత్త సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని ఆయన సూచించారు. కుండీలు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. ప్లాస్టిక్ రహిత ఆసిఫాబాద్ లక్ష్యంలో భాగంగా వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తక్షణమే మానుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించి వీధులను శుభ్రపరిచారు. దోమల నివారణకు మందు స్ప్రే చేయించడంతో పాటు, మంచినీటి ట్యాంకర్లను శుభ్రం చేసి ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, సాలం బిన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజనంద్, టి.ఎం.సి, ఆర్.పి. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని కలిసి వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మార్చి 13: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తారా , పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రమాదేవి , కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుణ్యవతి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అశోక్ ముస్తాపురే



**ఆదిలాబాద్ మార్చ్ 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**గురువారం రోజు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆదిలాబాద్ జిల్లా నుంచి అశోక్ ముస్తాపూరే ను రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నియమించారు.తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులకు అశోక్ ముస్తాపూరే హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా పార్టీ పెద్దలు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్,ఎంపీ గోడెం నాగేష్ ,ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో పాటు పార్టీ పెద్దలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తరఫున ప్రజల సమస్యలపై గళం వినిపిస్తూ, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.పార్టీ నాయకత్వం ఇచ్చిన ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటానని అశోక్ ముస్తాపూరే తెలిపారు.

# శాత్రాజ్ పల్లి ఇందిరానగర్ అంగన్వాడి స్కూల్లో అక్షరాభ్యాసం

**పాల్గొన్న కౌన్సిలర్ గుడిసె సంతోష కరుణాకర్**

**వేములవాడ, మార్చి13: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు శాత్రాజ్ పల్లి ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య, సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు చిన్నారులకు శుక్రవారం అక్షరాభ్యాసశీ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మూడో వార్డు కౌన్సిలర్ గుడిసె సంతోష కరుణాకర్ ను అంగన్వాడి టీచర్ గుడిసె పద్మ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గుడిసె పద్మ, ఆశా వర్కర్లు ఎడవల్లి వజ్ర, కన్నం వసంత అంగన్వాడి పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి,మార్చ్ 13.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం వివరాలను ఎమ్మెల్యే కి తెలియజేశారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణంలో ఉన్న పలు సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని విన్నవించారు.అదేవిధంగా రాబోయే రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకొని ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శంకరయ్య, చంద్రయ్య, గఫార్, సిద్ది శ్రీధర్, గాదె తిరుపతి, ఎరుకల దశరథ్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, డాక్టర్ శ్యామ్, ప్రశాంత్ గౌడ్, రఫీక్, పప్పు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# చెత్తాచెదారం వ్యర్థాలను కాలబెట్టే ప్రదేశాన్ని పరిశీలించిన పొల్యూషన్ బోర్డ్ అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చ్ 13.(నేటిమన దేశమ్ ప్రతినిధి)**భద్రాచలం లోని కూనవరం రోడ్డులో జనావాసాలకు దగ్గర్లో చెత్తాచెదారం వేసి కాల్చుతున్న ప్రదేశాన్ని పొల్యూషన్ బోర్డ్ అధికారి పరిశీలించారు. కాలనీవాసులు అక్కడికి వెళ్లి చెత్తాచెదారం వ్యర్థాలు కాల్చడం వల్ల పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. భద్రాచల పట్టణంలో డంపింగ్ యార్డ్ నిర్మించిన అప్పటికి ఇంకా చెత్త ఇక్కడే వేసి కాలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు ఉన్నత అధికారులకు ఈ సమస్యని తెలియజేసి సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు.

# భవిష్యత్తును మార్చే శక్తి విద్య ఒక్కటే : నవీన్ యాదవ్



**జూబ్లీహిల్స్ మార్చ్ 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**ఉన్నతస్థాయికి చేరుకునేందుకు విద్యా ఒక్కటే మార్గదర్శకం అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవీన్ యాదవ్ "యూ" ఆకారపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణను తరగతి గదులను పరిశీలించారు. యాజమాన్యం అభ్యర్థన మేరకు ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్ల మరమ్మతులు చేయడం, తరగతి గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి సమాజంలో గౌరవం, స్థిరత్వం పొందడానికి విద్య ఒక్కటే బలమైన మార్గం అని, ఇది యువతలో క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందించి, అజ్ఞానాన్ని తొలగించి, ఉజ్వల భవిష్యత్తును నిర్మిస్తుందన్నారు. రేపటినుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్ రెండు సంవత్సరాల చదువును తన సొంత నిధులతో చదివిస్తానని హామీఇచ్చారు. మంచి చదువులు చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కష్టంగా హోటళ్ల నిర్వహణ

- మూత దిశగా చిన్న దుకాణాలు
- వంటగ్యాస్ కొరతతో పెరుగుతున్న ఇక్కట్లు
- ఇప్పటికే స్వల్పంగా పెరిగిన ఆహార పదార్థాల ధరలు
- పడిపోతున్న స్విగ్గీ, జొమాటో ఆర్డర్లు -
- ఇబ్బందుల్లో గిగ్ వర్కర్లు

**విశాఖపట్నం, మార్చి 13 (నేటి మనదేశమ్) :** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం విశాఖ హోటళ్ల రంగంపై ప్రభావం చూపుతోంది. గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో నగరంలో హోటళ్ల నిర్వహణ కష్టతరంగా మారింది. అక్కడక్కడా చిన్న చిన్న హోటళ్లు మూతపడ్డాయి. పరిస్థితి మరో రెండు రోజులు ఇలాగే కొనసాగితే చాలా హోటళ్లు మూతపడే అవకాశముంది. ఆహార పదార్థాల విక్రయ ధరలు మరింత పెరిగే అవకాశముంది. విశాఖ నగరంలో ఒక రోజుకు 70 వేల వరకు వాణిజ్య సిలిండర్లు అవసరం కాగా ప్రస్తుతం 12 వేల నుంచి 15 వేల వరకు మాత్రమే సరఫరా అవుతున్నట్టు తెలుస్తోంది. ఇదే అదునుగా బ్లాక్ మార్కెట్ పుంజుకుంది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం గృహ అవసరాల వంటగ్యాస్ ధరను రూ.60, వాణిజ్య వంటగ్యాస్ ధరను రూ.115 పెంచిన విషయం తెలిసిందే. ధర పెరిగినప్పటికీ నగరంలో వాణిజ్య అవసరాలకు ఉపయోగించే వంటగ్యాస్ లభ్యత బాగా తగ్గడంతో పెద్ద, పెద్ద హోటళ్ల వారితో పాటు, చిన్న చిన్న హోటళ్లు, తోపుడు బండ్లు వగైరా వాటిపై తినుబండారాలను తయారుచేసి విక్రయించేవారు గ్యాస్ లభించక, ఒకవేళ లభించినా ధర అధికం కావడంతో గగ్గోలు పెడుతున్నారు. పెరిగిన ధరతో వాణిజ్య అవసరాల సిలిండర్ రూ.1850కి సరఫరా చేయవలసి ఉండగా, రూ.2 వేల వరకూ తాము చెల్లించాల్సి వస్తోందని విశాఖ జిల్లా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలకృష్ణ తెలిపారు. నాలుగు రోజులుగా రోజుకు రూ.100 చొప్పున సిలిండర్ ధర అధికారికంగా పెరుగుతూ వస్తోందని, ఈ విధంగా ఎప్పుడూ లేదని అన్నారు. ఇదే విధంగా కొనసాగితే సిలిండర్ ధర రూ.3 వేలకు చేరే అవకాశం ఉందన్నారు. నగరంలో చిన్న, పెద్ద హోటల్స్ అన్నీ కలిపి 1500 వరకు ఉంటాయని తెలిపారు. హోటల్ పరిశ్రమను ఆదుకోవాలని, వాణిజ్య సిలిండర్ ధర మరింత పెంచకుండా చూడాలని, లేకుంటే హోటల్స్ మూతపడే పరిస్థితి ఉంటుందని జాయింట్ కలెక్టర్‌కు తమ అసోసియేషన్ తరపున ఇప్పటికే వినతిపత్రం ఇచ్చామన్నారు. ధరల పెరుగుదల ఇలా.. అక్కడక్కడా నగరంలోని హోటళ్లలో ఆహార పదార్థాలపై గతంకంటే రూ.5 నుంచి రూ.10 ధర పెరిగింది. కూర్మన్నపాలెం, గాజువాక వంటి ప్రాంతాల్లో ఐదు రోజుల క్రితం వరకూ ఇరానీ టీ రూ.15 ఉండగా నేడు రూ.20కి పెంచి విక్రయిస్తున్నారు. ఆయిల్ ఎక్కువగా అవసరమయ్యే ఆహార పదార్థాలను చాలా హోటళ్లు తగ్గించేశాయి. పలు హోటళ్ల మెనూలో దోశ కనిపించడం లేదు. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ ఫుడ్ ప్లాట్‌ఫారమ్స్‌పైనా యుద్ధం, గ్యాస్ కొరత, హోటళ్ల మూత ప్రభావం పడింది. ఆన్లైన్ ఫుడ్ డెలివరీలు కాసింత తగ్గాయి. దీంతో గిగ్ వర్కర్లకు వచ్చే ఆదాయం తగ్గుముఖం పట్టింది. మరో పక్క ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ కోసం గ్యాస్ సరఫరా కంపెనీలు ఇచ్చిన నెంబర్లు గురువారం చాలాసేపు పనిచేయలేదు. దీంతో వినియోగదారులు నేరుగా గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లడంతో అక్కడా రద్దీ వాతావరణం నెలకొంది. అనకాపల్లిలో ఇలా.. అనకాపల్లి పట్టణం, పరిసర ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల కొరత నెలకొన్నట్టు వినియోగదారులు చెబుతున్నారు. గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ సిలిండర్ డెలివరీ ఆలస్యమవుతోందని పలువురు గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిలిండర్లు సమయానికి అందకపోవడంతో కొందరు హోటల్ యజమానులు తాత్కాలికంగా కట్టెలు, ఇతర ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. హాస్టళ్లలో కూడా వంట ఏర్పాట్లు చేయడం కష్టమవుతోందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

# విశాఖ తీర పరిరక్షణకు శ్రీకారం

## రూ.82.98 కోట్లతో బీచ్ కోత నివారణ పనులు ప్రారంభం



**విశాఖపట్నంమార్చి 13 (నేటి మనదేశమ్) :** విశాఖ తీర ప్రాంత సౌందర్యాన్ని కాపాడేందుకు, సముద్రపు కోతను అరికట్టేందుకు విశాఖపట్నం పోర్టు అథారిటీ కీలక అడుగు వేసింది. పోర్టు పరిధిలోని వివిధ ప్రాంతాలతో పాటు ముఖ్యంగా రామకృష్ణ బీచ్ వద్ద వార్షిక నిర్వహణ డ్రెడ్జింగ్ బీచ్ నరిష్మెంట్ పనులను మంగళవారం అధికారికంగా ప్రారంభించింది. ఈ బృహత్తర ప్రాజెక్టును మొత్తం రూ.82.98 కోట్ల వ్యయంతో చేపట్టారు. ఇది మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుంది.

ప్రతి సంవత్సరం సగటున 2.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను సేకరించి, కోతకు గురవుతున్న తీర ప్రాంతాలకు పంపింగ్ చేస్తారు. దీనివల్ల తీరం బలోపేతం అవుతుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు ఈ నెల 10న డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నౌక 'డ్రెడ్జ్ శశఖ' ద్వారా ప్రారంభమయ్యాయి. 45 రోజుల పాటు ఈ పనులు సాగనున్నాయి. ఈ సందర్భంగా విపిఎ, డిసిఐ ఛైర్మన్ డాక్టర్ అంగముత్తు మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తోందన్నారు. సముద్రపు పోటు వల్ల కొట్టుకుపోయే ఇసుకను భర్తీ చేయడం ద్వారా తీరాన్ని కాపాడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ విశాఖ నగర తీర సంరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# పెంచిన గ్యాస్ ధరలు రద్దు చేయాలి




**గాజువాక, మార్చి 13 (నేటి మనదేశమ్) :** పెంచిన గ్యాస్ ధరలు రద్దు చేయాలని, ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం పాత గాజువాకలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ, ఇరాన్‌పై దాడులను తక్షణమే ఆపాలని కోరారు. ఈ యుద్ధం పేరుతో గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచేశారని, వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా తన దేశ ప్రయోజనాల గురించి నిత్యం ఏదో దేశంలో తగాదా సృష్టించి లాభం పొందాలని చూస్తుందన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఖనిజ, ఆయిల్ నిక్షేపాలను సొంతం చేసుకోవడానికి అమెరికా యుద్ధాలు చేపడుతుందని తెలిపారు. ఈ యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే ఇంధన నిల్వలు తగ్గుతాయన్నారు. గ్యాస్ కూడా అందక పిడకలతో వంటలు వంటలు చేసుకునే దుస్థితి దాపురిస్తుందని పేర్కొన్నారు. సిపిఎం జోన్ కమిటీ సభ్యులు బంగారునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు లోకేష్, కుమార్, సంతోషం, అవతారం, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అచ్యుతాపురం : యుద్ధం పేరుతో పెంచిన గ్యాస్, ఇతర నిత్యవసరకుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గ్యాస్ ధర పెంపును వ్యతిరేకిస్తూ మండలంలోని పూడిమడక గ్రామంలో గురువారం మహిళలతో గ్యాస్ సిలిండర్లు చేతపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం అచ్చుతాపురం మండల కన్వీనర్ ఆర్ రాము, పూడిమడక గ్రామ శాఖ కార్యదర్శి చేపల తాతయ్య మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమణ దాడి నేపథ్యంలో బడా వ్యాపారస్తులు సాగిస్తున్న బ్లాక్ మార్కెట్‌ను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ధర పెరగడంతోపాటు బ్లాక్ మార్కెటింగ్ వల్ల సిలిండర్లు దొరకని కారణంగా దేశమంతటా నగరాలు, పట్టణాలు హోటళ్లు మూతపడుతున్నాయని పేర్కొన్నారు.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే సాధారణమైన తోపుడుబండ్లు, చిన్న కాకా హోటళ్ల నిర్వాహకుల బతుకులు బజారున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత రాకుండా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గనగల నూకరాజు, చేపల రవణమ్మ, సురాడ కోటి, చౌడుపల్లి పెంటమ్మ, ఇంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ' సర్వేలో మంచి ర్యాంకు సాధించాలి



**విజయనగరం, మార్చి 13 (నేటి మనదేశమ్) :** పరస్పర సమన్వయంతో స్వచ్ఛ సర్వేక్షన్ 2026 సర్వేలో మెరుగైన ఫలితాలు కనబరిచి, మంచి ర్యాంకులు సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కమిషనర్ బాలస్వామి కోరారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన చాంబర్లో అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత అన్ని అంశాల్లో ప్రణాళికాబద్ధమైన పనితీరును కనబరచాలన్నారు. ఇందుకోసం సిబ్బంది మరింతగా కృషి చేయాలన్నారు. అవసరమైన పరిస్థితులలో సిబ్బంది సమన్వయం అవసరమన్న విషయాన్ని గుర్తించాలన్నారు. సామాజిక దొడ్ల నిర్వహణలో లోపభూయిష్టమైన ఇబ్బందులను అధిగమించాలని ఆదేశించారు. సర్వే అధికారుల దృష్టిలో అన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నట్లు ఉండాలన్నారు. సర్వే సమయంలోనే పరిశుభ్రంగా ఉంచడం కాకుండా నిత్యం ప్రజలకు మెరుగైన సేవలు అందాలని స్పష్టంచేశారు. ఇంటింటి చెత్త సేకరణ శతశాతం జరిగే విధంగా చూడాలన్నారు. ఘన వ్యర్థాలు, వినిమయ నీటి నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య కార్మికుల సంక్షేమం, ప్రజాభిప్రాయ సేకరణ, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు వంటి అంశాలలో మెరుగైన ఫలితాలు నమోదు కావాలని సూచించారు. సమావేశంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ప్రజా రోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబ మూర్తి, ఉద్యాన శాఖ అధికారి సంతోష్, డిఇలు, ఎఇలు, పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థినులకు ప్లాంక్‌లు, పెన్‌లు పంపిణీ



**మన్యం, మార్చి 13 (నేటి మనదేశమ్) :** మార్చి 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షల దృష్ట్యా జిల్లా లోని అన్ని పాఠశాలల విద్యా ర్థులకు టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజోవతి గురు వారం ప్లాంక్‌లు, పెన్‌లు పంపిణీ చేశారు. సుమారు 3200 మంది విద్యార్థులకు వాటిని అందించారు. ఈ పరీక్షల సమయంలో తప్పనిసరిగా అవసరమైన ప్లాంక్ మరియు పెన్నులను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. విద్యార్థిని విద్యార్థులంతా పరీక్షలలో మంచి ఉత్తీర్ణతను సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి ఉషా రత్నకుమారి, పాఠశాల సిబ్బంది, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంట గ్యాస్‌కు కటకట

- జిల్లాలో వంట గ్యాస్ ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. - వంట గ్యాస్‌కు కటకట
- మూసివేత దిశగా హోటళ్లు, రెస్టారెంట్లు - గ్యాస్ డీలర్లు, హోటలియర్లతో జేసీ సమావేశం
- అన్నదానం, ప్రసాదాలకు గ్యాస్ ఇవ్వాలని సింహాచలం, కనకమహాలక్ష్మి ఆలయ ఈఓల లేఖలు
- మరోవైపు బ్లాక్‌లో డొమెస్టిక్ సిలిండర్లు - రూ.1,500కు అమ్మకం - పౌర సరఫరాల శాఖ అధికారుల దాడులు



**విశాఖపట్నం మార్చి 13 (నేటి మనదేశమ్) :** జిల్లాలో వంట గ్యాస్ ఇబ్బందులు రోజురోజుకూ పెరుగు తున్నాయి. ఇళ్లలో ఉపయోగించే డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాకు ప్రస్తుతం ఇబ్బందులు లేకున్నా హోటళ్లు, రెస్టారెంట్లు, వాణిజ్య సంస్థలకు సరఫరా చేసే వాణిజ్య సిలిండర్లు మాత్రం 90 శాతం మందికి అందడం లేదు. ఈ సిలిండర్ల ఫిల్లింగ్‌ను నిలిపివేశారు. గ్యాస్ డీలర్ల వద్ద స్టాకులు పూర్తిగా తగ్గిపోయాయి. అరకొరగా ఉన్న వారు ప్రధాన స్టార్ హోటళ్లకు రేషన్ ప్రకారం అందిస్తున్నారు. జగదాంబ సెంటర్‌లో ఉన్న ప్రముఖ హోటల్‌కు రోజుకు 20 సిలిండర్లు అవసరం కాగా వారికి పది ఇవ్వడం కూడా కష్టంగా ఉంది. ఇలా స్టార్ హోటళ్లకు డిమాండ్‌లో 40 నుంచి 50 శాతం మాత్రమే అందుతున్నాయి. సాధారణ హోటళ్లు, రెస్టారెంట్లు, మెస్‌లకు అసలు అందడం లేదు. దాంతో వారంతా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని సరఫరా చేయకపోతే వ్యాపారాలు మూసుకోక తప్పదని వారువాపోతున్నారు.

**జాయింట్ కలెక్టర్ సమావేశం :** వాణిజ్య గ్యాస్ కొరత తీవ్రం కావడంతో జాయింట్ కలెక్టర్ విద్యాధరి గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దీనికి నగరంలోని గ్యాస్ డీలర్లను, హోటళ్ల అసోసియేషన్ ప్రతినిధులను పిలిపించారు. తమ వద్ద డొమెస్టిక్ తప్ప వాణిజ్య సిలిండర్లు లేవని, కంపెనీలు సరఫరా చేయడం లేదని డీలర్లు స్పష్టంచేశారు. తమకు వాణిజ్య సిలిండర్లు సరఫరా చేయకపోతే వ్యాపారాలు చేసుకోలేమని, ఏదోవిధంగా చూడాలని హోటల్ అసోసియేషన్ ప్రతి నిధులు కోరారు. అందుకు జేసీ వారికి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోయారు. జిల్లాలో ఎన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, మెస్‌లు ఉన్నాయో తనకు జాబితా ఇచ్చినట్టయితే ప్రభుత్వంతో చర్చించి ఏదో ఒక ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం జాబితా ఇస్తామని విశాఖపట్నం హోటల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు జేసీకి తెలిపారు. ఈ సందర్భంగా జేసీ విద్యాధరి మాట్లాడుతూ, ఎవరైనా సరే నిబంధనలకు వ్యతిరేకంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడితే ఇచ్చిన వారిపైనా, ఉపయోగిస్తున్న వారిపైనా కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

**34 సిలిండర్లు స్వాధీనం :** వాణిజ్య సిలిండర్ల సరఫరా లేకపోవడంతో డొమెస్టిక్ సిలిండర్లకు డిమాండ్ ఏర్పడింది. దీంతో గ్యాస్ సరఫరా చేసే బాయ్‌లు డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.960 కాగా బయట రూ.1,500 చొప్పున అమ్ముకుంటున్నారు. కొందరి వద్ద వాణిజ్య సిలిండర్లు ఉండగా, వాటిని రూ.3 వేలు (అసలు ధర రూ.1,990) చొప్పున విక్రయిస్తున్నారు. దీనిపై పౌర సరఫరాల శాఖ అధికారులు దృష్టి సారించారు. సోదాలు నిర్వహించి పలు ప్రాంతాల్లో 34 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు ఆలయాలకు ప్రత్యేక సరఫరా : నగరంలో సింహాచలం దేవస్థానం, కనకమహాలక్ష్మి దేవస్థానం ఉన్నాయి. ఇక్కడ రోజూ ప్రసాదం కింద పులిహోర, లడ్డూ, పొంగళి వంటివి తయారుచేస్తారు. అదేవిధంగా భక్తులకు నిత్య అన్నదానం ఉంటుంది. వారికి కూడా గ్యాస్ అవసరమే. ఈ రెండు ఆలయాలకు భక్తులకు పెట్టే అన్నదానం కోసం తయారుచేసే వంటకాలకు డొమెస్టిక్ గ్యాస్ సరఫరా చేస్తున్నారు. విక్రయించే ప్రసాదాల తయారీకి వాణిజ్య సిలిండర్లు వాడాలి. కనకమహాలక్ష్మి దేవస్థానంలో నెలకు 300 సిలిండర్లు ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం వారి దగ్గర ఆరు సిలిండర్లు మాత్రమే ఉండడంతో కలెక్టర్‌కు లేఖ రాసినట్టు ఆలయ అధికారులు తెలిపారు. అదేవిధంగా తమకు ఆటంకం లేకుండా గ్యాస్ ఇవ్వాలని కలెక్టర్‌కు రాయగా అంగీకరించారని సింహాచలం ఈఓ జె.వెంకటరావు తెలిపారు.

# మత్తు పదార్థాలను నిషేధించాలి



**మాధవధార, మార్చి 13 (నేటి మనదేశమ్) :** మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీపాద డిగ్రీ కాలేజీలో ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి మత్తు పదా ర్థాలు నిషేధించాలని డిమాండ్ చేస్తూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా ఈగల్ క్లబ్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ టి.కల్యాణి, ఇన్‌స్పెక్టర్ బి.దామోదర్ నాయుడు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యుఎస్ఎన్.రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.వెంకటరమణ, ఐద్వా కంచరపాలెం జోన్ అధ్యక్షులు కె.అనురాధ, భవాని, సుమిత్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యుఎస్ఎన్.రాజు మాట్లా డుతూ యువతకు ఉపాధి లేక గంజాయి మత్తు పదార్థాల భారిన పడుతున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. డ్రగ్స్‌ను నిషేధించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరి పిన బైక్ ర్యాలీ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ, జనాభాలో విద్యార్థులు, యువకుల శాతం ఎక్కువగా ఉందని, విద్యార్థుల ఐక్యతే బలమని ఆ బలాన్ని మంచి మార్గంలో వెళ్లడానికి యువత ప్రధాన పాత్ర తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## క్షయరహితంగా 'అర్తమూరు'

**ఉండి, మార్చి 13 (నేటి మనదేశమ్) :** గ్రామాన్ని క్షయ రహిత గ్రామంగా నిలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రజల్లో అవగాహన కల్పించిన మండలంలోని అర్తమూరు గ్రామ సర్పంచి గోనబోయిన వీర్రాజు అభినందనీయులని పలువురు కొనియాడారు. గ్రామంలో సంపూర్ణ పారిశుధ్య నివారణ పనులు నిర్వహిస్తూ క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ క్షయ రహిత గ్రామంగా నిలిపినందుకు గురువారం అర్తమూరు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉండి పిహెచ్‌సి సిబ్బంది సర్పంచి వీర్రాజును సత్కరించారు. పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.కృష్ణకుమార్ మాట్లాడారు



# నిశీధిలో రక్షణ కవచం: అర్ధరాత్రి వేళ క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

**ఆపరేషన్ కవచ్: దొంగతనాల నియంత్రణే లక్ష్యం - పాత నేరస్తుల కదలికలపై పోలీసుల డేగ కన్ను జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర**



**కామారెడ్డ్,మార్చ్ 13.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంలా,నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టించేలా కామారెడ్డి జిల్లా పోలీస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరంతర నిఘా నేత్రం 'ఆపరేషన్ కవచ్'. నగరం నిద్రపోతున్నా, రహదారులు నిశ్శబ్దంగా ఉన్నా.. ప్రతి మలుపులోనూ పోలీసుల పహారా ఉంటూ, అటు దొంగతనాల నియంత్రణకు, ఇటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ కార్యక్రమం ఒక పటిష్టమైన ఆయుధంగా మారింది. 'మనం మేల్కొని ఉంటేనే జిల్లా ప్రశాంతంగా నిద్రపోతుంది' అనే నినాదాన్ని గుండెల్లో నింపుకుని, చీకటి ముసిరిన వేళ ప్రజల కంటి నిండా నిద్ర కోసం తమ కంటి రెప్ప వాల్చకుండా కాపలా కాసే కర్తవ్యంలో భాగంగా.. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్వయంగా అర్ధరాత్రి వేళ క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్న 'ఆపరేషన్ కవచ్' తనిఖీలను ఆకస్మికంగా పర్యవేక్షిస్తూ, నిశీధిలో కూడా ప్రజలలకు భరోసాగా నిలిచారు."ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దొంగతనాలు జరగకుండా అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా సాగుతున్న ఈ తనిఖీల్లో, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా అనుమానాస్పద వ్యక్తులను "పాప్లిన్" డివైస్ ద్వారా ఈ రోజు 285 మందిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినదని, అదే విధంగా నేర చరిత్ర ఉన్నవారిని జల్లెడ పడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, అప్రమత్తంగా ఉండాలని విధుల్లో ఉన్న సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు.ఆపరేషన్ కవచ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ రోజు మొత్తం 305 మందిని తనిఖీ చేయగా 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అనంతరం సిరిసిల్ల రోడ్ చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పర్యవేక్షిస్తూ, అక్కడే విధుల్లో ఉన్న సిబ్బందితో కలిసి ఎస్పీ టీ, స్నాక్స్ తీసుకుంటూ వారిని ఉత్సాహపరిచారు. నిశీధిలో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, అలసటకు లోనవకుండా ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. చివరగా, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. పోలీసులు మీ ప్రాణాల కోసం, ఆస్తుల రక్షణ కోసం 24/7 పహారా కాస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, కామారెడ్డి ఎస్హెచ్ఓ నరహరి, మాచారెడ్డి ఎస్హెచ్ఓ అనిల్, సదాశివనగర్ ఎస్హెచ్ఓ పుష్ప రాజు, ఎల్లారెడ్డి ఎస్హెచ్ఓ మహేష్, నసరూళ్ళబాద్ ఎస్హెచ్ఓ రాఘవేంద్ర, బాన్స్ వాడ యస్ఐ రాములు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాత్రి విధుల్లో పాల్గొన్నారు.

# పాఠశాలల సమీపంలోని చిరుతిండి దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి.

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 13, (నేటి మనదేశమ్ )**,జిల్లాలోని బీసీ, ఎస్సీ, మైనారిటీ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇకపై కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉండేలా ప్రత్యేక కార్యాచరణతో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.ఆహారం కలుషితం కావడానికి గల కారణాలను ఆహార భద్రత అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.పాఠశాలలు, వసతి గృహాల సమీప ప్రాంతాల్లో ఉన్న చిరు తిండ్ల దుకాణాలు, ఐస్‌క్రీమ్ బండ్లు మరియు ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై ఆహార భద్రత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విక్రయించే ఆహార పదార్థాల గడువు తేదీలు, నాణ్యత, నిల్వ విధానాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పాఠశాలలకు బయట నుండి ఆహార పదార్థాలు తీసుకురావడం అనుమతించరాదని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పాఠశాలల వంట గదులు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, ఆహార భద్రత అధికారి శరత్, ఆర్‌సీఓలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విజయోస్తూ..!

**పది ఫలితాలతో మీరంతా మెరవాలి..**
**మీ కన్న తల్లిదండ్రులు మురవాలి.**
**చిన్నారులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ బండి సంజయ్**



**కరీంనగర్, మార్చి13: నేటి మన దేశమ్ ప్రతినిధి** కన్నవారి కలలను నెరవేర్చేందుకు.. ఉజ్వల భవిష్యత్తును అందుకునేందుకు పదవ తరగతి విద్యార్థులు ఈనెల 14వ తేదీ నుంచి జరిగే పరీక్షలను మంచిగా రాసి ఉత్తీర్ణులు అవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష రాయనున్న 5, 17,727 మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. పరీక్ష కేంద్రాలకు సమయానికన్నా అరగంట ముందు కచ్చితంగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో పరీక్ష రాయనున్న విద్యార్థులందరికీ ముందస్తుగా అభినందనలు తెలిపారు. విద్యార్థులకు చదువుపై ఉన్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని తాను పదవ తరగతి చదివే పేద విద్యార్థులందరికి దాదాపుగా 20వేల మందికి ఉచితంగా సైకిళ్లను అందించాననే విషయాన్ని గుర్తు చేశారు. దీంతో పాఠశాలకు విద్యార్థులంతా సకాలంలో వెళ్లేందుకు అవకాశం దక్కిందని చెప్పారు. అంతేకాకుండా పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును తాను చెల్లించానని దీంతో వారి తల్లిదండ్రులకు కొంత ఆర్థిక భారం తప్పిందన్నారు. పరీక్షల సమయంలో అనవసరమైన ఆందోళన ఒత్తిడికి గురి కాకూడదని ఇన్నాళ్లు శ్రద్ధతో చదివిన సబ్జెక్టులను పునశ్చరణ చేసుకొని మంచిగా పరీక్ష రాయాలని హితవు పలికారు.గతేడాది పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా ఉత్తీర్ణతా పరంగా ఆరో స్థానంలో సిరిసిల్ల జిల్లా ఐదవ స్థానంలో నిలిచిందని.. ఈసారి తప్పకుండా ఈ రెండు జిల్లాలు మొదటి రెండవ స్థానాల్లో నిలిచి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు.మరోవైపు అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పోలీసులు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు రవాణా పరంగా ట్రాఫిక్ పరంగా ఇబ్బంది ఉండకుండా చూడాలని సూచించారు.తాను ఈ నెల 14వ తేదీన చేపడుతున్న కొండగట్టు అంజన్న పాదయాత్ర సమయంలోను ఎక్కడ కూడా విద్యార్థులకు అసౌర్యం కలగకుండా చూసుకుంటామని ఈ దిశగా నాయకుల్ని, కార్యకర్తలను సమాయత్తం చేశామన్నారు.పరీక్ష కేంద్రాలను విద్యార్థులకు తగిన వసతులను కల్పించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వారికి ఫ్యాన్ల సదుపాయంతో పాటు మంచినీళ్లు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.మరోవైపు విద్యార్థులను తల్లిదండ్రులు క్షేమంగా పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లి జాగ్రత్తగా ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు.ప్రతి ఒక్క విద్యార్థి పరీక్ష లో పాసై ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శత శాతం ఫలితాలు సాధించాలని ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలి



**కామారెడ్డ్/ఢిల్లీ: మార్చ్ 13. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డిలో పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ కారిడార్) కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ని దేశ రాజధాని ఢిల్లీలో కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.కామారెడ్డి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చెయటమే కాకుండా జిల్లా కేంద్రంతో పాటు 7 మండలాలలో యువతకి, మహిళలకి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వ, పైవేటు రంగాలు సంఘటితంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కి విన్నవించినట్టు ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యావంతులైన యువకులు, మహిళలకి కొదవ లేదని, వారిని భాగస్వామ్యం చేస్తూ పరిశ్రమలు నెలకొల్పితే ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా ఉత్పాదకత పెరిగి అభివృద్ధి చెందిన ప్రాంతంగా కామారెడ్డి ప్రాంతానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రి మౌఖిక ఆదేశాలు జారీ చేసి సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు ఇతర విభాగాల వారితో సమగ్ర విచారణ చేపడతామని మంత్రి సూచించినట్టు తెలిపారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**34 కేంద్రాల్లో ఏర్పాట్లు**
**పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి**
**హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317**



**రాజన్న సిరిసిల్ల, మార్చి 13: నేటి మన దేశమ్ ప్రతినిధి** ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారుపదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు. పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి అన్నారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు.జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**అదిలాబాద్ మార్చి 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా కలెక్టరేట్ విసి హాల్ నుండి నుంచి పాల్గొన్న అనంతరం అధికారులతో మాట్లాడుతూ,గ్యాస్ రీఫిల్లింగ్ గడువును 15 రోజుల నుంచి 20 రోజులకు పెంచడం జరిగిందని, దీనివల్ల ఎటువంటి కొరత ఉండబోదని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో సిలిండర్ల స్టాక్ తగినంతగా అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు.ప్రజలు అనవసరంగా భయాందోళనతో గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని కోరారు.గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు,గ్యాస్ కంపెనీ ప్రతినిధులతో నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు.గ్యాస్ సిలిండర్ల బుకింగ్ లేదా సరఫరలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800-425-1939 కు సంప్రదించి తెలియజేయవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ సురేందర్ రావు,ఎస్ఈ ప్రభుకళ్యాణ్,వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్,పౌరసరఫరాల అధికారి నందిని,మార్కెటింగ్ అధికారి గజానన్,ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశు చిన్నారి తల్లులకు కిట్ల పంపిణీ చేసిన జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి నాగరాణి

**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్**



**కామారెడ్డ్,మార్చ్ 13.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కామారెడ్డి ప్రభుత్వ ఏరియా జనరల్ హాస్పిటల్లో నవజాత శిశువుల కొరకు కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జడ్జి నాగరాణి, ఆర్డీవో వీణ, ఎమ్మార్వో హిమా బిందు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా నవజత చిన్నారుల తల్లులకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి నాగరాణి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో నవజత శిశువుల కొరకు కిట్లను అందించినందుకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ వారిని అభినందిస్తున్నాను అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవజాత శిశువుల కొరకు 16 వందల రూపాయలు గల 40 కిట్లను వారి తల్లులకు అందజేయడం జరిగిందని, ఇటి అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా జడ్జి నాగరాణి కి, సూపరిండెంట్ వెంకటేశ్వర్ల కి ఆర్డిఓ వీణ కి, ఎమ్మార్వో హిమా బిందు కి, ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ గుప్తా, కోశాధికారి కస్వ వెంకటేష్ గుప్తా, మహిళా విభాగం అధ్యక్షులు నీల రజిని, కార్యదర్శి చిలువేరి శ్రీదేవి, కోశాధికారి గజవాడ అన్నపూర్ణ, యువజన నాయకులు ఈశ్వర్ గుప్తా చరణ్, ప్రవీణ్, నికిల్ కొత్త సంగరాజు గుప్త ఐ వి ఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న.. స్థానికలిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మార్చి 13: బూర్గంపహాడ్ ( నేటి మన దేశమ్ ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండల పరిధిలో ఉన్నసందేల్ల రామాపురం గ్రామంలో నిర్వహించిన సమ్మక్క--సారలమ్మ జాతర మహోత్సవంలో లిపినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమ్మక్క--సారలమ్మ జాతర గిరిజనుల ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, పి ఎ సి ఎస్.. మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా 13వ వార్డు...

**ప్రతి సమస్యను శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, సర్పంచ్ పూనెం కృష్ణ దృష్టికి తీసుకుని వెళ్లి సత్వరమే పరిష్కరిస్తున్న వార్డు మెంబర్ తాటి ఉదయ్....**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి మనదేశమ్ ప్రతినిధి) మార్చి 13** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో 13 వ వార్డు మెంబర్గా ఎన్నికైన తాటి ఉదయ్ తన వార్డులో పేర్కొని ఉన్న పలు సమస్యలపై దృష్టి సారించి, ఆ సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ దృష్టికి తీసుకుని వెళ్లి వారి సలహాలు సూచనలతో సమస్యలను పరిష్కరించేందుకు తనదైన శైలిలో ప్రయత్నం చేస్తు, 13వ వార్డు ప్రజల యొక్క మన్ననలు పొందుతున్నాడు.

# కొత్త పార్టీ పేరు ప్రకటించిన శశికళ




చెన్నై : తమిళనాడులో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్నా డిఎంకె మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వి.కె.శశికళ కొత్త పార్టీని ప్రకటించారు. 'ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కజగం (ఎఐపిటిఎంఎంకె)'గా తెలిపారు. ఫిబ్రవరి 24న, రామనాథపురం జిల్లాలోని కముతిలో జరిగిన బహిరంగ సభలో ఆమె 'కొబ్బరి తోట' గుర్తుతో కూడిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ పార్టీని ఎఐఎడిఎంకె వ్యవస్థాపకుడు ఎం.జి.రామచంద్రన్, మాజీ ముఖ్యమంత్రి జయలలిత అనుచరురాలైన శశికళ ప్రారంభించిందని ఆమె పేర్కొన్నారు. తమ సిద్ధాంతాలతో ఏకీభవించిన పార్టీలతో జతకడతామని పేర్కొన్నారు.

# కుప్పకూలిన స్విగ్గీ, జొమాటోల షేర్లు

- గల్ఫ్ యుద్ధ ప్రభావంతో ఎల్‌పీజీ కొరత - భారీగా తగ్గిన ఆర్డర్లు
- మూతపడ్డ రెస్టారెంట్లు, క్లౌడ్ కిచెన్లు - కిచెన్ అప్లయెన్సెస్ కంపెనీ షేర్ల జోరు




ముంబై: ఎల్‌పీజీ సంక్షోభం.. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్ జొమాటో, స్విగ్గీలపై తీవ్రంగా పడింది. ఎల్‌పీజీ కొరతతో దేశవ్యాప్తంగా పలు నగరాల్లోని రెస్టారెంట్లు, క్లౌడ్ కిచెన్స్ కార్యకలాపాలు స్తంభించిపోవటంతో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్ ఆర్డర్లు భారీగా తగ్గిపోయాయి. ఆర్డర్లకు తగ్గట్టుగా సరఫరా చేసేందుకు అవకాశాలు లేపోవటంతో రెస్టారెంట్లు తమ ఆన్‌లైన్ ఆర్డర్లను గణనీయంగా తగ్గించాయి. ఇరాన్ యుద్ధం కంటే ముందు గిగ్ వర్కర్లు రోజుకు 30 ఆర్డర్లను డెలివరీ చేస్తుండగా ప్రస్తుతం అది 5 నుంచి 10 ఆర్డర్లకు పడిపోయిందని గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల్స్ యూనియన్ వెల్లడించింది. దీంతో ఈ రంగంపై ఆధారపడిన లక్షలాది గిగ్ వర్కర్ల జీవితాలపై తీవ్ర ప్రభావం పడనుందని యూనియన్ ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఎల్‌పీజీ కొరతతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలు, నగరాల్లో రెస్టారెంట్లు, దాబాలు, క్లౌడ్ కిచెన్స్ మూతపడ్డాయి. దీంతో స్విగ్గీ, జొమాటో ఆర్డర్లు 50 నుంచి 60 శాతం తగ్గిపోయినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. ఆన్‌లైన్ ఆర్డర్లు గణనీయంగా తగ్గిపోతుండటంతో స్టాక్ మార్కెట్లో స్విగ్గీ, ఎటర్నల్ (జొమాటో) షేర్లు కొద్ది రోజులుగా భారీగా నష్టాలను మూటగట్టుకుంటున్నాయి. గురువారం ఎన్ఎ?సఈలో స్విగ్గీ షేరు ఇంట్రాడేలో 5 శాతం పతనమై 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.271.10కి పడిపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి కొద్దిగా కోలుకుని 1.3 శాతం నష్టంతో రూ.280.90 వద్ద క్లోజైంది. మరోవైపు ఎటర్నల్ షేరు కూడా ఇంట్రాడేలో 5 శాతం పతనమై రూ.213.06 స్థాయిని తాకి చివరకు 1.18 శాతం నష్టంతో రూ.221.17 వద్ద క్లోజైంది. కాగా రెస్టారెంట్ చెయిన్స్ అయిన యునైటెడ్ ఫుడ్ బ్రాండ్స్ షేరు 7.23 శాతం, వెస్ట్‌లైఫ్ ఫుడ్‌వరల్డ్ 3 శాతం, జుబిలెంట్ ఫుడ్‌వర్క్స్ 2.14 శాతం, రెస్టారెంట్స్ బ్రాండ్స్ ఆసియా షేరు 1.39 శాతం, సఫైర్ ఫుడ్స్ ఇండియా షేరు 0.12 శాతం మేర నష్టపోయాయి.

ఎల్‌పీజీ కొరత కారణంగా ఇండక్షన్ కుక్‌టాప్స్, ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరగటంతో కిచెన్ అప్లయెన్సెస్ కంపెనీల షేర్ల ధరలు దూసుకు పోయాయి. గురువారం జైపాన్ ఇండస్ట్రీస్ షేరు ఏకంగా 14.35 శాతం మేర లాభపడగా టీటీకే ప్రెస్టీజ్ షేరు 8.3 శాతం, బట్టర్‌ఫ్లై గాంధీమతి అప్లయెన్సెస్ షేరు 0.65 శాతం మేర లాభపడ్డాయి.

## ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై

# స్టే విధించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : ప్రశ్నల కోసం నగదు స్కామ్‌లో టిఎంసి ఎంపి మహువా మొయిత్రాను విచారించడానికి సిబిఐకి అనుమతిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేసూత లోక్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యబాగ్చిలతో కూడిన ధర్మాసనం మొయిత్రా, సిబిఐ, బిజెపి ఎంపి, ఫిర్యాదుదారు నిషికాంత్‌దూబేలకు నోటీసులు జారీ చేసింది. గతేడాది డిసెంబర్ 19న ప్రశ్నల కోసం నగదు పుచ్చుకోవడం (క్యాష్ ఫర్ క్వయిరీ ) స్కామ్‌లో మొయిత్రాపై చార్జిషీట్ దాఖలు చేయడానికి సిబిఐకి అనుమతి మంజూరు చేస్తూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే.

లోక్‌పాల్ చట్టంలోని సెక్షన్ 20 కింద లెక్కించబడిన అధికారం మరియు విధానాలకు సంబంధించిన పిటిషన్లపై నోటీసులు జారీ చేస్తూ.. హైకోర్టు తీర్పులోని పేరా 89పై ధర్మాసనం స్టే విధించింది. 2025 నవంబర్ 12న లోక్‌పాల్ తనపై చార్జిషీట్ దాఖలు చేయడానికి సిబిఐకి అనుమతి మంజూరు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ మొయిత్రా దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వెలువడింది. హైకోర్టు తన ఉత్తర్వులను పక్కన పెట్టడంతో లోక్‌పాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## ఇరాన్ పాఠశాల మృతుల కుటుంబాలకు

# చైనా సాయం



బీజింగ్ : ఇరాన్‌లోని ఒక పాఠశాలపై 'విచక్షణారహిత' క్షిపణి దాడిలో మరణించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సాయం అందించనున్నట్లు చైనా శుక్రవారం ప్రకటించింది. ఇటీవల ఇరాన్ ప్రాథమిక పాఠశాలపై జరిగిన దాడిలో విద్యార్థులు మరణించడంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి జియాకున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇరానియన్ రెడె క్రెసెంట్ సొసైటీకి చైనా రెడ్ క్రాస్ సొసైటీ అత్యవసర మానవతా సాయంగా 200,000 డాలర్లు (రూ.1.84కోట్లు) అందించాలని నిర్ణయించిందని అన్నారు. ఈ దాడిని అంతర్జాతీయ మానవీయ చట్టాన్ని 'తీవ్రమైన ఉల్లంఘన'గా అభివర్ణించారు. పాఠశాలలు, పిల్లలపై దాడులు "అంతర్జాతీయ మానవతా చట్టాన్ని మరింత తీవ్రంగా ఉల్లంఘించడం, మనస్సాక్షి మరియు నైతికత ప్రాథమిక లక్ష్యాన్ని ఉల్లంఘించడం" అని పేర్కొన్నారు.

# వాజ్‌పేయి ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందజేయాలి

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి పిలుపు



దిల్లీ: మాజీ ప్రధానమంత్రి ఎ.బి.వాజ్‌పేయి ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందజేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. అటల్ స్మృతిన్యాస్ సొసైటీ అధ్యక్షుడిగా ఆ సొసైటీ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై గురువారం దిల్లీలో పలువురు ప్రముఖులతో ఆయన చర్చించారు. భాజపా అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రులు- ప్రహ్లాద్‌జోషి, జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రులు ముక్తార్ అబ్బాస్ నఖ్వీ, సయ్యద్ షానవాజ్ హుసేన్, రాజీవ్ ప్రతాప్‌రూడీ, ఏబీవీపీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజీవ్ కుమార్ భాటియా, భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్, వాజ్‌పేయికి మీడియా సలహాదారుగా పనిచేసిన అశోక్‌టాండన్‌లు ఇందులో పాల్గొన్నారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ వాజ్‌పేయి మహోన్నత నాయకుడని, ఆయన జీవితం ప్రతి భారతీయుడికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన పాటించిన విలువలు, దేశానికి అందించిన సేవలను గౌరవించుకోవడంతో పాటు, వారి వారసత్వాన్ని భావితరాలకు అందిం చనున్నట్లు చెప్పారు.

ఆయన ఆశయాలకు అనుగుణంగా సొసైటీ ద్వారా దేశవ్యాప్తంగా సేవా కార్యక్ర మాలను విస్తరిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు వాజ్ ేఎయితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సొసైటీ కార్యకలాపాలకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

# ఇరాక్‌లో అమెరికా సైనిక విమానం కూలి నలుగురు మృతి




బాగ్దాద్ : పశ్చిమ ఇరాక్‌లో అమెరికా సైనిక ఇంధనం నింపుకునే విమానం (ఖజ-135 (స్ట్రాటోట్యాంకర్) కూలిపోయి నలుగురు సైనికులు మరణించారు. విమానంలో ఉన్న ఆరుగురిలో ఇద్దరి కోసం వెతుకుతున్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. గురువారం మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇరాన్‌కు వ్యతిరేకంగా సైనిక కార్యకలాపాల్లో పాల్గొన్న రెండు విమానాలలో ఒకటి కూలిపోయింది. రెండవ విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. కాగా, ఆ విమానం దాడి వల్ల కూలిపోలేదని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఆ విమానం కెసి-135 సైనిక ఇంధనం నింపే విమానం, ఇరాన్‌పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో ఇది భాగం. సహాయక చర్య ప్రారంభమైందని అమెరికా తెలిపింది. ఈ ప్రమాదం శత్రు దాడి వల్ల జరగలేదని అమెరికా మొదట చెప్పినప్పటికీ, ఇరాన్ తన మిత్ర దేశాలు క్షిపణితో విమానాన్ని కూల్చివేసిందని పేర్కొంది. అయితే, ఇది ఇరాన్ అనుకూల సాయుధ సమూహాల ప్రభావంలో ఉన్న ప్రాంతం. బోయింగ్ తయారీ ఖజ-135 విమానాన్ని గాలిలో యుద్ధ విమానాలకు ఇంధనం నింప డానికి ఉపయోగిస్తారు. ఈ ప్రమాదంపై అమెరికా సైన్యం దర్యాప్తు ప్రారంభించింది. బాధితుల సమాచారాన్ని వారి బంధువులకు తెలియజేసిన తర్వాత విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. పశ్చిమ ఇరాక్‌లో ఒక విమానం కూలిపోగా, రెండవది సురక్షితంగా ల్యాండ్ అయిందని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది. ప్రమాదానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమై నప్పటి నుండి అమెరికా కోల్పోయిన నాల్గవ విమానం ఇది. గతంలో మూడు ఖీ-15 లు కూలిపోయాయి.


# గవర్నర్‌తో ఆర్‌టీఐ కమిషనర్ల భేటీ



అమరావతి, మార్చి 13 : గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌తో రాష్ట్ర సమాచార కమిషనర్లు గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) వజ్జా శ్రీనివాసరావు నేతృత్వంలో కమిషనర్లు రేహానా బేగం, గాజుల ఆదెన్న, పీఎస్ నాయుడు, వీఎస్ కల్యాణ చక్రవర్తి, ఉదయ్ భాస్కరరెడ్డి, చావలి సునీల్.. గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమాచార కమిషన్‌లో సిబ్బంది కొరత ఉందని ఆయన దృష్టికి వారు తీసుకెళ్లారు.

# గ్యాస్ కొరతతో హోటళ్లు మూత

- హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం
- ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత
- ప్యారడైజ్ హోటల్ కూడా అదే దుస్థితి
- బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు




హైదరాబాద్ మార్చి 13 : వంటగ్యాస్ కొరత హోటల్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ఇక్కడ హాస్టళ్లో ఉంటూ చదువుకుంటున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే దుర్భర పరిస్థితి నెలకొంది. అలాగే హోటల పరిశ్రమపై ఆధారపడ్డ నిరుద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. వంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం పీజీ యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఓవైపు గ్యాస్ కొరతతో నగరంలోని పలు హోటళ్లను తాత్కాలికంగా మూసేస్తుంటే, మరోవైపు హాస్టళ్ల నిర్వహణపై యజమానులు మల్లగుల్లాలుపడుతున్నారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా బుధవారం నుంచి నగరంలో దాదాపుగా ఆగిపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారింది. గ్యాస్ వినియోగం ఎక్కువ అయ్యే దోసె, పూరీ, చపాతీ వంటకాలను తాత్కాలికంగా అన్ని హాస్టళ్లలో నిలిపివేసినట్లు సమాచారం. గ్యాస్ కొరత తీరేవరకు అన్నం, సాంబారు, కూరతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందించగలమని ఐటీకారిడార్‌లోని హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ప్రకటించారు. చికెన్, కోడిగుడ్డుకూర, వేపుళ్లు వంటి అదనపు వంటలను నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు. టీ, కాఫీ లాంటివాటిని అందించలేమని వెల్లడిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో మూడు, నాలుగు రోజులుగా సిలిండర్ల బుకింగ్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సర్వర్ డౌన్‌తో బుకింగ్ కావడం లేదంటున్నారు. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉన్నా కావడం లేదంటున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. బుధవారం నుంచి కమర్షియల్

సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. సిలిండర్ కొరతతో హోటల్స్ మూసేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అవసరమైతే అవసరమైతే కట్టెల పొయ్యి మీద వంట చేస్తామని చెప్పారు.

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

- ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్‌సిటిలో ఏర్పాటుకు భూమి కేటాయిస్తామని ప్రకటన

హైదరాబాద్ : నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవ కాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరా బాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్త రణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్ర రంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం, మార్చి 13: (నేటి మనదేశమ్):** రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల మూడు నెలలు గడిచిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో రోడ్లు, డ్రైయిన్లు ఇతర ఇతర మౌళిక వసతుల కల్పన పనులు ప్రాధాన్యతతో చేపట్టామని, క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య శనివారం వరకు పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నూతన రేషన్ కార్డులు జారీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి అనేక హామీలను అమలు చేశామని అన్నారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు మంజూరు చేస్తామని, రాబోయే మూడు సంవత్సరాలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా దమ్మాయిగూడెం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించామని, మొదట గ్రామంలో పారిశుద్ధ్యం పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోడ్లను క్లిన్ చేయడమే కాకుండా అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను కూడా శుభ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈదులవాడ సర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక.

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుగుణక్క, అజ్మీర శ్యాం నాయక్**



**ఆసిఫాబాద్, మార్చి 13: (నేటి మనదేశమ్):** ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామ సర్పంచ్ చిలుకూరి కళ్యాణి--సతీష్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు వార్డు సభ్యులు మిట్ట పద్మ,సత్యనారాయణ, మానస, శ్రవంతి అలాగే నాయకులు సాయి వంశీ, సతయ్య, రమేష్, రాజేందర్, సురేష్, వెంకటేష్, సంతోష్ తదితరులు కూడా పార్టీలో చేరారు. ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల పక్షాన చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రగులుతున్న పోడు వివాదం..

**ఫారెస్ట్ అధికారుల దాడి లో తీవ్రంగా గాయపడ్డ గిరిజన ఆదివాసీలు...**
**బూర్గంపాడు మండల కృష్ణసాగర్ బట్టుగూడెం గ్రామంలో ఆదివాసి గిరిజనులపై విరుచుకుపడ్డ ఫారెస్ట్ అధికారులు...**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మార్చి 13: బూర్గం పహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం కృష్ణ సాగర్ బట్టుగూడెం గ్రామంలో ఆదివాసి గిరిజనులు పోడు చేసుకుంటున్న భూమి లో ట్రెంచ్ కొడుతున్న ఫారెస్ట్ అధికారుల తో మాట్లాడదామని వెళ్లిన గిరిజనులపై నిర్ధాక్షిణ్యంగా చేయి చేసుకున్నట్టు తెలిపిన బట్టుగూడెం గ్రామస్తులు..ఫారెస్ట్ అధికారుల కొట్టడంతో ఆ గ్రామ గిరిజనుడు తీవ్ర గాయాలు అయినట్లు వీడియో ఆధారంగా సోషల్ మీడియాలో వెల్లడించిన బట్టుగూడెం గ్రామస్తులు..అసలే ఎండాకాలం వ్యవసాయానికి నీళ్లు లేక అరకొర పంటలతో అల్లాడుతుంటే.. పంట పొలం లోకి వచ్చి ఫారెస్ట్ అధికారులు బలవంతంగా ట్రెంచ్ కొడుతున్నారని ఆరోపిస్తున్న బాధిత ఆదివాసీలు...మేము ఎన్నో ఏండ్లుగా పోడు చేసుకుంటున్న భూమి లో ఇలా ట్రెంచులు కొట్టడం సరైన పద్ధతి కాదని కొత్తగా అడవులు నరికి పోడు చేసుకుంటే స్వాదీనం చేసుకోవాలి కానీ వ్యవసాయం చేస్తున్న భూమిలో ఇలా దౌర్జన్యంగా ట్రెంచులు కొట్టడం పట్ల ఆ గ్రామస్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తమ ఆవేదన అర్థం చేసుకుని ఫారెస్ట్ అధికారుల తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తారాన్ని వేడుకుంటున్న బట్టుగూడెం గిరిజన ఆదివాసీలు...

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కి అడ్డుకట్ట నినాదంతో కార్యక్రమం నిర్వహించిన పోలీసులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: మార్చి 13 :బూర్గంపహాడ్ ( నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా::ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు బూర్గంపహాడ్, లక్ష్మీపురం, రెడ్డిపాలెం మరియు సారపాక గ్రామాల్లో ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో "డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజమే లక్ష్యం"గా "పిల్లల భద్రత, డ్రగ్స్ కి అడ్డుకట్ట" నినాదంతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ ని అరికట్టడం సమాజంలో మన అందరి బాధ్యత అని, ఎవరైనా డ్రగ్స్ అమ్మడం గాని కొనడం గాని జరిగినట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తెలపాలని, డ్రగ్స్ రహిత, ఆరోగ్యకరమైన సమాజాన్ని భవిష్యత్తు తరానికి అందివ్వాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ టీం డి.ఎస్.పి శివన్ నాయుడు, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పాల్వంచ.. సతీష్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీ ప్రసాద్ , ఎం ఈ ఓ.. సింహ రాజు , ఏం ,ప్రసాద్ బూర్గంపహాడ్ ఎస్ హెచ్ ఓ.. బూర్గంపహాడ్ ఈగల్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి, బూర్గంపహాడ్ ఎస్సై దేవ్ సింగ్, పాల్వంచ ఫారెస్ట్ రేంజ్ డిఆర్ఓ క్రాంతి కుమార్, బాయ్స్ హై స్కూల్ బూర్గంపహాడ్ ప్రిన్సిపాల్ , గురుకుల పాఠశాల మరియు కళాశాల, లక్ష్మీపురం ప్రిన్సిపాల్ , శ్రీనివాసా విద్యానికేతన్ ప్రిన్సిపాల్ , జడ్.పి.హెచ్.ఎస్ సారపాక ప్రిన్సిపాల్ , బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ వెంకన్న , సారపాక ఉప సర్పంచ్ రమేష్ , రెడ్డిపాలెం ఉపసర్పంచ్ , కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి , సారపాక పంచాయతీ ఈవో మహేష్ , లక్ష్మీపురం గ్రామ పెద్దలు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి , ఇంగువ రమేష్ మరియు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, మండల ఆటో యూనియన్ వారు, యువత పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు



**కామారెడ్డి,మార్చ్ 13.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.అనంతరం సదాశివ నగర్ -- క్రుప్రియల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, ఈరోజు సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత,పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో మౌళిక వసతుల పనులకు శ్రీకారం

**భూదాన్ ప్లాట్లలో విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు**
**లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం లక్ష్యం**
**మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన పనులు**

**ఖమ్మం, మార్చి 13: (నేటి మనదేశమ్):** ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌళిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా ప్లాట్లలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు.ఈ ప్రాంతంలో నివసించబోయే లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌళిక వసతులను దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు ఇళ్ళ స్థలాల పట్టాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగా, రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు, ఆ దిశగా పనులు వెంటనే ప్రారంభించనున్నట్లు హామీ ఇచ్చారు.మిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల వంటి మౌళిక సదుపాయాలను ప్రాధాన్యతగా కల్పించనున్నారు. పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.



# కుటుంబ సభ్యులతో కలిసి వివాహానికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**అదిలాబాద్ మార్చ్ 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**గురువారం రోజు నిర్మల్ పట్టణంలోని మున్నూరుకాపు కన్వెన్షన్ హాల్ ( ఎం.కె ) లో నేడు జరిగిన కిసాన్ కాంగ్రెస్ ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసెన వెంకట్ రెడ్డి మనుమరాలు స్నిగ్ధ రెడ్డి - శరత్ రెడ్డి వివాహానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాజరవ్వడం జరిగింది.తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల చారి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.కార్యక్రమంలో పొచ్చన్న ,వెంకటి,రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ మార్చ్ 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** మున్సిపాలిటీ పరిధిలోని హమాలీవాడలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్ ను స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు జిల్లా పరిపాలన అధికారులను అభినందించారు.ప్రజలు చికిత్స కోసం మహారాష్ట్రలోని యవత్మాల్ ఆసుపత్రులకు వెళ్లడం వల్ల రోజుకు సుమారు 20 నుంచి 30 లక్షల రూపాయల వరకు ప్రజల డబ్బు బయటకు వెళ్తోంది అని తెలిపారు.దీంతో ఇప్పుడు ఆదిలాబాద్‌లోనే పెద్ద నగరాలకు సమానంగా వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలు మార్చ్ 31 వరకు ఉంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలు,ఆసుపత్రి సదుపాయాలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధికారులు,వైద్యులు,ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెద్ద మనసుతో పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన బండి సదానందం యాదవ్



**మందమర్రి మార్చి 13: (నేటి మనదేశమ్):** 15-03-2025 ఆదివారం రోజున మియాపురం సరిత.రామ్ చందర్ చారి.కూతురు మాధురి వివాహం సందర్భంగా ఈరోజు అఖిలభారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ వివాహానికి ఆహ్వానించి ఆర్థిక సహాయం చేయమని అడగగా బండి సదానందం యాదవ్ తన దగ్గర గుమస్తాగా పనిచేసిన రామచంద్ర చారి కుటుంబానికి పెద్ద మనసుతో 21,116/-(ఇరవై ఒక్క వేయి ఒకవంద పదహారు)రూపాయలు మరియు 50 కిలోల బియ్యం మరియు పెళ్లి బట్టలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకారం రమేష్, కత్తి రమేష్,సందనవేణి సంజీవ్ యాదవ్,బొల్లం అంజి, సందనవేణి కుమార్ యాదవ్,కోట రాజన్న యాదవ్, తోటరాజు,దుర్గం వెంకటేష్,దుర్కి కుమార్,వేణు,కూకట్ల పోషం,అంగ బాపు,మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 13, (నేటి మనదేశమ్ ),**కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సూపర్డెంట్ డాక్టర్ రమేష్ ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**2 సంవత్సరాలలో బిరోలు గ్రామ అభివృద్ధికి 29 కోట్ల 92 లక్షలు మంజూరు**

**తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



**ఖమ్మం , మార్చి 13: (నేటి మనదేశమ్):** పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బీరోలులో 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 64 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయిగూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా బీరోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆత్మ గౌరవంగా జీవించేలా చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసిందని అన్నారు. 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారి గూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు, 64 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రోడ్లు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయి గూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. బంధం పల్లి నుండి అస్నాబాద్ వరకు 4 కోట్ల 5 లక్షల రూపాయలతో చేపట్టిన తారు రోడ్డు, కట్టెల పాడు నుంచి బీరోలు వరకు 6 కోట్ల 50 లక్షలతో తారు రోడ్డు, చౌటుపల్లి బీరోలు రోడ్డుకు 3 కోట్ల 20 లక్షల కల్వర్టు నిర్మాణం, కూసుమంచి బీరోలు రోడ్డుకు 2 కోట్లతో కల్వర్టు నిర్మాణం, బీరోలు నుంచి మేడేపల్లికి కోటి 87 లక్షలతో తారు రోడ్డు, బీరోలు నుంచి మేడేపల్లి రోడ్డు సిడి పనులకు 30 లక్షల రూపాయలు, బీరోలు పెద్ద చెరువు మరమ్మత్తుకు 2 కోట్ల 25 లక్షలు, 80 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 15 లక్షలతో అంగన్వాడి భవనం, 6 లక్షల రూపాయలతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేశామని, బీరోలు గ్రామానికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల మూడు నెలల్లో 29 కోట్ల 92 లక్షలు ఖర్చు చేసిందని అన్నారు.రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, పేదలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు, రైతును రాజును చేసేందుకు తీసుకుంటున్న చర్యలు, మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. నిరుద్యోగ యువత కు గతంలో ఎన్నడూ లేని విధంగా 72 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సాగునీరు, త్రాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం భవిష్యత్తులో పేదలకు మరింత అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బీరోలు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నిక కాబడిన పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు అవసరమైన శిక్షణ అందించామని, ప్రభుత్వ ఆశయాల మేరకు 99 రోజుల వ్యవధిలో పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ గ్రామాలలో పారిశుద్ధ్యం, పచ్చదనం, చిన్న చిన్న మరమ్మత్తు పనులు చేయాలని అన్నారు. అనంతరం సమావేశంలో రాకాసితండా గ్రామంలోని ఆకేరు ముంపు బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు, ముస్లిం లకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను మంత్రి అందజేశారు.అనంతరం బీరోలు గ్రామంలోనీ శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుమ్మరి మొల్ల జయంతి వేడుక


**కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శం**

**పూలమాలవేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే వెంకటరావు, సర్పంచ్ పూనెం కృష్ణ**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చ్ 13.(నేటిమన దేశమ్ ప్రతినిధి)**సామాన్యులకు అర్థమయ్యే రీతిలో, అచ్చ తెలుగు నుడికారంతో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి "మొల్లమాంబ" గొప్ప దార్శనికురాలని ఎమ్మెల్యే వెంకటరావు అన్నారు. కుమ్మరి మొల్ల జయంతి సందర్భంగా కుమ్మర శాలివాహన ప్రజాపతి సంఘం (కె.ఎస్.పి) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొల్ల చిత్రపటానికి పూలమాలవేసి అయిన నివాలీలు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ... రామాయణాన్ని సరళంగా రచించి శ్రీకృష్ణదేవరాయల మన్ననలు పొందిన కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శమన్నారు. భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ... తెలుగు కవితా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందడంతో పాటు నాటి సమాజంలో నెలకొన్న లింగ, కుల వివక్షతలను బద్దలు కొట్టి చరిత్రలో చిరస్థాయిగా మొల్లమాంబ నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర వీరయ్య, గౌరవ సలహాదారులు కొలిచలం నవీన్, డివిజన్ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇందారపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు నిమ్మనుగొట్టి రవికుమార్, ఉపాధ్యక్షులు రెల్లీ తాతారావు, సహాయ కార్యదర్శి దడపల్లి సత్యనారాయణ, కోశాధికారి విజ్జిగిరి రవితేజ, ఇటికల కోటేశ్వరరావు, సిలివేరు భద్రయ్య, సిలివేరు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు




**జూబ్లీహిల్స్ మార్చ్ 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం అమీర్పేట్ కనకదుర్గమ్మ దేవాలయం నుండి సత్యం థియేటర్ ప్రాంతంలోని ప్రధాన రహదారి ఇరువైపులా ఫుట్పాత్ ఆక్రమణలపై పోలీస్ అధికారులు శుక్రవారం కొరడా ఝుళిపించారు. ప్రధాన రహదారిపై రోడు ఫుట్ పాత్లు ఆక్రమించి, అక్రమ నిర్మాణలతో వెలసిన డబ్బాలను తొలగిస్తూ పాదచారుల సౌకర్యంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలగిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసు ఇన్స్పెక్టర్ కె.మహేష్ తెలిపారు. పలువురిపై కేసులు నమోదు చేసినరు. అంతరాయం లేని ట్రాఫిక్ కొనసాగింపు కోసం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# విద్యార్థుల ఉన్నత చదువులకు పదో తరగతి తొలి మెట్టు : సామాజిక కార్యకర్త అనిత



**జూబ్లీహిల్స్ మార్చి 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా పదో తరగతి పరీక్షలు రాయలని నరాపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త అనితఅన్నారు. శనివారం మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఆమె విద్యార్థులకు తగు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ తప్పనిసరిగా ఉంచుకోవాలని, గడువు సమయం కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, క్యాలిక్యులేటర్ లేదా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాని, పదోతరగతి పరీక్షలు విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా బాగా రాయాలన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తీసుకురావడంతో పాటు తల్లి తండ్రులకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. అప్పుడే చదువు చెప్పిన ఉపాధ్యాయులకు చదివించిన తల్లిదండ్రులకు మంచి బహుమతి ఇచ్చినట్లు అవుతుందన్నారు. మీరు పడిన కష్టానికి తగిన ఫలితం దక్కాలి, ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలనన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై "ఎక్కువ మార్కులు" తేవాలని అనే ఒత్తిడి చేయవద్దని కోరారు. తెలంగాణ పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ సోషల్ వర్కర్ అనిత ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**కామారెడ్డ్,మార్చ్ 13.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** పిట్లం మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి ఆశలు కల్పించి , జుక్కల్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇళ్లు కూడా ఇవ్వకుండా మోసం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అయితే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిజంగా అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేసే దిశగా పనిచేస్తుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజంగా ఇల్లు అవసరమైన పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

**రంజాన్ తోఫా అందజేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత్‌రావు** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని.పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ తోఫా అందజేస్తున్నారని అందులో భాగంగా ఈరోజు పేద ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రంజాన్ తోఫా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలి..

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్, మార్చి 13: (నేటి మనదేశమ్):** కుమ్రం భీం ఆసిఫాబాద్( విజయక్రాంతి): రక్త దానం చేసి ప్రాణదాతలు నిలవాలని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దానాల్లో కెల్లా రక్త దానం చాల గొప్పది అన్నారు. ఎందరినో ప్రాణాలు నిలబెట్టిన వారౌతామన్నారు. ఉద్యోగులు అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎత్తు, బరువు, బిపి,జి ఆర్ బి ఎస్, ఇ సి జి, కంటి వైద్య, పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాఅభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సీతారాం, జిల్లా పంచాయతి అధికారి భిక్షపతి గౌడ్, మెడికవర్ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మామడ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు...




**నిర్మల్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి)**: మామడ మండలం కమల్ కోట్ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం మామడ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనా దారులు వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మామడ పోలీసులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లోఅభివృద్ధి : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**బిఆర్ఎస్ లో చేరికలు..**



**ఆసిఫాబాద్, మార్చి 13: (నేటి మనదేశమ్):** : కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. శుక్రవారం తన నివాసం వద్ద వాంకిడి మండలం బెండర గ్రామానికి చెందిన పలువురు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమక్షంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్,వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారం,అఖిల గాండ్ల తేలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు హిప్రే సందీప్, టిఆర్ఎస్వి నాయకుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు

**-పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం**




**నిర్మల్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధికారులతో మాట్లాడిన ఆమె జిల్లాలో ఎక్కడా గ్యాస్ సిలిండర్ల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, సరఫరా వ్యవస్థను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రజల గృహ అవసరాల కోసం అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కొరతపై వస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందకూడదని ఆమె కోరారు. అలాగే జిల్లాలో రైతుల పంటలకు అవసరమైన సాగునీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సీపీఓ జీవరత్నం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఈవో భోజన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 13 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శుక్రవారం జిల్లాకు వచ్చిన అడిషనల్ డీజీపీ (బెటాలియన్) సంజయ్ కుమార్ జైన్ ను, పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల మొక్కను బహుకరించారు. అడిషనల్ డీజీపీ ను కలిసిన వారిలో కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ సాయికిరణ్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, తదితరులు ఉన్నారు.

# రైల్వే భూ సేకరణ నిధులు రైతుల ఖాతాలో జమ

**-ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి సన్మానం**



**అదిలాబాద్ మార్చ్ 13 (నేటి మన దేశమ్ ప్రతినిధి**.గత 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గిమ్మా గ్రామ రైల్వే ల్యాండ్ ఈక్వేషన్ కి సంబంధించిన డబ్బులని దాదాపుగా 89 లక్షలు మన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృషి వల్ల ఇప్పుడు రైతుల అకౌంట్లో జమ కావడం జరిగింది.దీంతో గ్రామ రైతులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com